

2లో...

# పరిపాలన బాగుండాలి

- ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

- శ్రీశ్రీశ్రీరామానుజ చినజీయర్‌స్వామి

మేళ్ళచెరువు మార్చి 18 ప్రభాతవార్త స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 19, మార్చి 2023 16 పేజీలు








# కన్నీటి వీడ్కోలు

## సైనిక లాంఛనాలతో వి.వి.రెడ్డి అంత్యక్రియలు దగ్గరుండి చూసుకున్న మంత్రి



2లో..

పరీక్షల రద్దుతో నిరుద్యోగుల్లో ..

# ఆందోళన

నిరాశకు గురి చేసిన ప్రశ్నాపత్రాల లీకేజి

ఆర్థికంగా నష్టపోయామంటున్న అభ్యర్థులు

నడిగూడెం, ప్రభాతవార్త : గ్రూప్ 1 పేపర్ల లీకేజి వ్యవహారం బట్టబయలు కావడంతో లక్షలాది మంది నిరుద్యోగులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ప్రభుత్వ అసమర్థత, అధికారుల నిర్లక్ష్యమే లీకేజికి కారణమని బహిరంగంగా చెబు తున్నారు. కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం చేసిన పని ఎంతో మంది నిరుద్యోగుల గొప్ప గొప్ప ఆశయాలు, ఆశలపై నీళ్లు పోసినట్లు అయింది. ఇప్పటి వరకు నాలుగు పరీక్షలను రద్దు చేస్తున్నట్లు కమిషన్ ప్రకటించింది. గ్రూప్ - 1 ప్రిలిమ్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ), డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(డిఎవో), ఏఈ అర్హత పరీక్షలు రద్దు చేస్తూ టిఎస్‌పిఎస్‌సి నిర్ణయించింది.



అన్ని పనులు పక్కకు పెట్టారు. అహర్నిశలు కష్టపడ్డారు. నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టారు. ప్రైవేట్ ఉద్యోగాలు సైతం మానేసి పోటీ పరీక్షల ప్రిపరేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారు. ఎలాగైనా ఉద్యోగం సాధించాలని నిరంతరం శ్రమించారు. తల్లిదండ్రులు ఎంతో చెమటోడ్చి వ్యయప్రయాసలకు లోనై చదివించారు. తమ పిల్లలకు ఉద్యోగాలు రావాలని, మంచి ప్రయోజకులు కావాలని ఆశించారు. ఈ క్రమంలోనే

2లో...

బొమ్మలరామరం, ప్రభాతవార్త : సైనిక లాంఛనంగా లెఫ్టినెల్ కల్నల్ ఉప్పల వినయ్ భానురెడ్డి అంత్యక్రియలు వారి స్వస్థలం బొమ్మలరామరంలో వ్యవసాయ భూమి వద్ద శనివారం నిర్వహించారు. ముందుగా మండలంలోని రంగాపురం చౌరస్తాలో నుండి మండలంలోని వందలాది మంది యువకులు రాజకీయ నాయకులు భారీగా గుమికూడారు. అనంతరం ర్యాలీగా బైక్‌లతో,



కార్‌లతో స్వగృహం వరకు రాగా అక్కడ కొద్ది సేపు సందర్శనార్థం ఉంచి, మళ్ళీ హనుమాన్

# అద్భుతంగా యాదాద్రి ఆలయ నిర్మాణం

సినీ నటుడు తనికెళ్ల భరణి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త: యాదాద్రి ఆలయ నిర్మాణం చాలా అద్భుతంగా ఉందని సినీ నటుడు, మాటల రచయిత తనికెళ్ల భరణి అన్నారు. శనివారం ఆయన కుటుంబ సమేతంగా యాదాద్రి

2లో...





2లో...

# ఆయకట్టులో ఉపాధిహామీ పనులను గుర్తించాలి

-సమావేశంలో జిల్లా కలెక్టర్ వేములపల్లిలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

-ఉపాధిహామీ పథకం పనులపై సమీక్ష



2లో...

# యాదాద్రి సేవలో దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



యాదగిరిగుట్ట ప్రభాతవార్త: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని శనివారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కుటుంబ సభ్యులతో విచ్చేసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు ప్రసాదం అందజేశారు. ఈవో గీత, ప్రధాన అర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీనరసింహ చార్యులు ఉన్నారు.

# పరీక్షల రద్దుతో నిరుద్యోగుల ఆందోళన

**(మొదటి పేజీ తరువాయి..)**

ఖర్చుకు సైతం వెనుకాడకుండా పిల్లలను కోచింగ్‌లకు పంపి చదివింపించారు. పోటీ పరీక్షలు ఎంతో ఆత్మవిశాసంతో రాశారు. ఉద్యోగాలు వస్తాయనే నమ్మకం కూడా వారికి ఏర్పడింది. ఎంతో కాలం తరువాత పోటీ పరీక్షల నోటిఫికేషన్లు ప్రభుత్వం జారీ చేయడంతో అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకోవద్దనే ఉద్దేశ్యంతో అదే పనిగా చదువుతూ పరీక్షలు రాశారు. ఎంతో ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతీ యువకులు పేపర్ల లీకేజి వ్యవహారం బట్టబయలు కావడంతో లక్షలాది మంది నిరుద్యోగులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్షల పేపర్ల లీకేజికి సంబంధించిన వ్యవహారం ఒక్కొక్కటిగా బయటకు వస్తుండడంతో ఇంత తతంగం జరిగిందా అని ముక్కు మీద వేలేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పరిస్థితులు గమనిస్తున్న నిరుద్యోగ యువతీ యువకులు ఆవేదనకు గురై ఆందోళనకు దిగారు. ప్రభుత్వ అసమర్థత, అధికారుల నిర్లక్ష్యం లీకేజికి కారణమని బహిరంగంగా చెబుతున్నారు. కొందరు స్వార్ధ ప్రయోజనాల కోసం, ధనార్జన, లాభాపేక్ష కోసం చేసిన పని ఎంతో మంది నిరుద్యోగుల గొప్ప గొప్ప ఆశయాలు, ఆశలపై నీళ్లు పోసినట్లు అయింది. తీగ లాగితే డొంక కదిలినట్లు ఒక్కొక్క విషయం తెలుస్తుంటే గ్రూప్ - ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులు గుండెలు బాదుకుంటున్నారు. టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగ పరీక్ష పేపర్ల లీకేజి నిరుద్యోగులను తీవ్ర మనస్థాపానికి గురి చేసింది. ఇప్పటి వరకు నాలుగు పరీక్షలను రద్దు చేస్తున్నట్లు కమీషన్ ప్రకటించింది. గ్రూప్ - 1 ప్రిలిమ్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ), డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(డిఎవో), ఏఈ అర్హత పరీక్షలు రద్దు చేస్తూ టిఎస్‌పిఎస్‌సి నిర్ణయించింది. మరో మూడు పరీక్షలపై నిర్ణయం తీసుకోలేదు. ఈ ఏడాది జూన్ 11న గ్రూప్ - 1 ప్రిలిమ్స్ నిర్వహిస్తామని ఆ తరువాత మెయిన్స్ నిర్వహిస్తామన్నారు. పరీక్ష తేదీలు మాత్రం ఖరారు కాలేదు. మరో మూడింటిపై సందేహాలు కొనసాగుతున్నాయి. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేయడంతో నిరుద్యోగుల ఆశలన్నీ అడియాశలయ్యాయి. చేస్తున్న ఉద్యోగాలు మానేసి అప్పు తెచ్చి కోచింగ్‌లు తీసుకోగా జరిగిన సంఘటనలు వారిని అయోమయ ంలో పడేశాయి. చంటి పాపలు ఉన్న మహిళలు సైతం పిల్లల ఆలనా పాలనా పక్కన పెట్టి అదే పనిగా చదవగా పరీక్ష రద్దుతో ఆందోళన చెందుతున్నారు. తిరిగి పరీక్ష నిర్వహణకు ఎంత కాలం పడుతుందో, ఇంకెన్ని రోజులు ప్రిపేర్ కావాలో అర్థం కావడం లేదంటున్నారు. ఇంతకు ముందున్న ఏకాగ్రత తిరిగి ప్రిపేర్ కావడానికి ఉండదంటున్నారు. 2011లో గ్రూప్ - 1 నిర్వహించారు. పలు కారణాలతో 2017లో ఎట్టకేలకు నియామకాలు పూర్తిగావించారు. దశాబ్ద కాలం తరువాత గ్రూప్ - 1 నోటిఫికేషన్ జారీ చేయగా ప్రశ్నాపత్రాల లీకేజి తీవ్రంగా నష్టపరిచిందని నిరుద్యోగులు వాపోతున్నారు. తిరిగి పరీక్షలు నిర్వహిస్తే అర్హత సాధిస్తామా అనే సందేహం వారి నుండి వ్యక్తమతుంది. ఈ నేపథ్యంలో ప్రశ్నాపత్రాల లీకేజికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని పలుచోట్ల ఆందోళనలు చేశారు. ఆందోళనకారులను, పరీక్షలు రాసిన అభ్యర్థులను పోలీసులు అరెస్టు చేశారు. ఇంత దారుణంగా ప్రశ్నాపత్రాల లీకేజి ఎప్పుడూ కాలేదంటున్నారు. నిరుద్యోగులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ వయోపరిమితి దాటిపోతుందని ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేసి తీపి కబురు చెప్పింది, నిరుద్యోగులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పోటీ పరీక్షలకు ధరఖాస్తులు చేసుకుని ఉద్యోగాలు సాధించాలని నిరంతర ం శ్రమించారు. ప్రశ్నాపత్రాల లీకేజి వారిని తీవ్ర మనస్తాపానికి గురి చేసింది. లీకేజిని అరికట్టడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమవడంతో మరింత కాలం నిరీక్షించాలంటున్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆశించిన నిరుద్యోగులకు ప్రస్తుతం చోటుచేసుకుంటున్న సంఘటనలు వారిని నిరాశ నిస్పృహల్లోకి నెట్టివేశాయి. ప్రశ్నాపత్రాలు లీకవుతుండడంతో టిఎస్‌పి ఎస్‌సిపై నిరుద్యోగులు నమ్మకాన్ని కోల్పోతున్నారు. ఎంతో పకడ్బందీగా, కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించి ప్రతిభకు పట్టం కట్టాల్సింది పోయి ప్రశ్నా పత్రాల లీకేజి పరంపర కొనసాగడంతో నిరుద్యోగులు అసంతృప్తి చెందు తున్నారు. ప్రభుత్వం, కమీషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి: వంగవీటి శ్రీనివాసరావు, జిల్లా బిజెపి వాణిజ్య సెల్ కన్వీనర్**



టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే పేపర్ల లీకేజి జరిగింది. చైర్మన్, సభ్యులందరినీ తొలగించి ప్రాసిక్యూట్ చేయాలి. సిట్‌తో విచారణ చేస్తే న్యాయం జరగదు. నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగింది. లీకేజిలకు భాద్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడవద్దు. 2016లో కూడా టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజి జరిగింది. కొంత కాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్కుతన్న నిరుద్యోగులకు తీరని నష్టాన్ని కలిగించింది. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించకపోతే నిరుద్యోగులకు న్యాయం జరగదు. నిరుద్యోగులకు న్యాయం జరిగేంత వరకు ఆందోళనలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటాయి. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. రానున్న రోజుల్లో నిరుద్యోగులు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారు.

# కన్నీటి వీడ్కోలు

**(మొదటి పేజీ తరువాయి..)**

గుడి నుండి ఆర్మీ అధికారులు వారి లాంఛనాల ప్రకారం అంత్యక్రియల వరకు గౌరవ వందనంతో తీసుకొచ్చి అక్కడ అధికార లాంఛనాలతో కార్యక్రమం నిర్వహించారు. ఆర్మీ అధికారులు వినయ్‌రెడ్డి పార్థివ దేహం దగ్గర ఉన్న త్రివర్ణ పతాకాన్ని వారి సతీమణి స్పందన రెడ్డికి ఇస్తుంటే అక్కడ ఉన్న యువకులు జై భారత్ జై వినయ్‌భానురెడ్డి అంటూ నినాదాలు చేరారు. దీంతో సతీమణి, పిల్లలు, కుటుంబ సభ్యులు బోరున ఏడ్చారు. ఆర్మీ అధికారులు గాలిలో మూడు రౌండ్లు ఫైరింగ్ చేయగా చితికి వారి తండ్రి ఉప్పల నరసింహారెడ్డి నిప్పు అంటించారు.

**-అన్ని తానై చూసుక్న్ను .. మంత్రి జగదీశ్‌రెడ్డి**

ఆర్మీ అధికారి లెఫ్టినెల్ కల్నల్ వి.వి.ఎన్.రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోవడంతో శనివారం మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మండలంలో జరిగిన అంత్యక్రియలలో అన్ని తాను అయ్యి కార్యక్రమాలు చూసుకున్నానని అన్నారు. వారి కుటుంబాన్ని ఓదారుస్తూ కార్యక్రమాలు దగ్గరుండి చూసుకున్నారు. రాచకొండ సీపీ డీ.ఎస్.చౌహాన్, యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేష్‌చంద్ర ముందుగా అంత్యక్రియలు చేసే స్థలం వద్దకు వచ్చి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దేశం సేవలో ప్రాణాలు అర్పించిన ఆర్మీ అధికారిని చివరి చూపు చూసేందుకు మండల వాసులు, చుట్టు పక్కల ప్రాంత ప్రజలు, తండోపతండాలుగా తరలివచ్చారు. అంత్యక్రియలకు హాజరైన ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి, ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, మైనంపల్లి హనుమంతరావు, జిల్లా చైర్మన్ ఎలిమేటి సందీప్‌రెడ్డి, బీజేపీ నాయకులు జిట్టా బాలకృష్ణరెడ్డి, మాజీ ఎంపీ బుర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్, ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బిర్లా ఐలయ్య, ఆర్మీ అధికారులు ఎంపీపీ చిమ్ముల సందీప్‌రెడ్డి, తహసిల్దార్ పద్మసుందరి, ఎంపీడీవో బాణోత్ సరితా, పీఏసీఎస్ చైర్మన్ గుదే బాలనర్సింహాయాదవ్, స్థానిక సర్పంచ్ రాంపల్లి మహేష్‌గౌడ్, ఎంపీటీసీ మైలారం ఈదమ్మయాదవ్, ఉపసర్పంచ్ జూపల్లి భరత్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో పడిన గుండెకు
# సత్వర చికిత్స అవసరం

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

అనుకోకుండా ప్రమాదంలో పడిన గుండకు ప్రాథమిక చికిత్స ఎంతో అవసరమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం ప్రాణ రక్షణ ప్రక్రియ సీపీఆర్ కార్డియోఫల్మోనరీ రిసస్సిటేషన్‌పై వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అప్పటి వరకు ఆడుతూ పాడుతూ కళ్ల ముందే తిరిగే వారు, చూస్తుండగానే క్షణాల్లో ప్రాణాలు కోల్పోయిన ఘటనలను నేడు మనం ఎన్నో చూస్తున్నామన్నారు.

ఈ కార్డియాక్ అరెస్ట్ ద్వారా వ్యక్తులు క్షణాల్లోనే ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదంలో పడిన గుండెకు సత్వర చికిత్స అత్యవసరం. గుండెపోటు వచ్చిందంటే... దవాఖానకు చేర్చి వైద్య చికిత్స అందించాలని



రాష్ట్ర ప్రభుత్వం ఈ సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. అత్యంత కీకమైన కార్డియో పల్మనరీ రీససిటేషన్(సీపీఆర్) పైన ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట శాసన సభ్యులు అరూరి రమేషన, మేయర్ గుండు సుధారాణి, జడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, సీపీ ఏ.వి.రంగనాథ్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ, శ్రీవాత్స తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన బాగుండాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

శనివారం జరిగిన అష్టోత్తర శత కలశాభిషేకం కార్యక్రమాలలో శ్రీశోభాకృత్ నూతన నామ సంవత్సర పంచాంగమును శ్రీశ్రీశ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామివారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చినజీయర్‌స్వామి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో పరిపాలన బాగుండాలని, ప్రజలంతా సుఖ సంతోషములతో జీవించాలని, మంచిగా వానలు కురవాలని, మంచిగా పంటలు పండాలని మై హోం పరిశ్రమ దేశంలోనే పెద్ద పరిశ్రమగా అభివృద్ధి చెందాలని, ఎక్కువ మందికి జీవనోపాధికల్పించాలని మంగళ శాసనములు చేశారు. ఈ కార్య క్రమాలలో రామానుజదాసులు చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, వినోద్‌రావు భార్గవి, రంజిత్‌రావు రాజిత, రామురావు మేఘన, శ్యామురావు ఐశ్వర్య, మునగాల రామమోహన్‌రావు అరుణ, నందనముడి శ్రీనివాసరావు అనురాధ, కాచవరపు బాబూరావు నిర్మల, గుడిపుడిసుధాకర్‌రావు అరుణ, డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాదరావు, రాము, శ్రీనివాసరావు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, ముడుంబై నర్సింహ రంగాచార్యులు, శ్రీమన్నారాయణాచార్యులు, వెంకట కృష్ణమాచార్యులు, శ్రీరంగనాథాచార్యులు, నడాదూర్ శేషాచార్యులుతోపాటు జీయర్‌స్వామివారి శిష్యబృందం, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అద్భుతంగా యాదాద్రి ఆలయ నిర్మాణం

**(మొదటి పేజీ తరువాయి..)**

శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకన్నారు. ప్రధాన ఆలయంలో స్వామి అమ్మవార్ల దర్శనము, అష్టోత్తర పూజల అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనాలు చేశారు. ఆలయ ఏఈఓ రామ్మోహన్ అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సంకల్పంతో యాదాద్రి ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందన్నారు. ఆలయానికి మళ్ళీ మళ్ళీ రావాలనే విధంగా ఆలయ నిర్మాణం ఉందన్నారు. ప్రధానాలయంలో స్వామివారి దర్శనానంతరం శివాలయంలో రామలింగేశ్వరి స్వామిని దర్శించుకున్నారు.

# ఆయకట్టులో ఉపాధిహామీ పనులను గుర్తించాలి

**వేములపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:**



నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో కూలీలకు ఉపాధి కల్పించే విధంగా పనులను సత్వరమే గుర్తించాలని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. శనివారం వేములపల్లి మండలంలో ఆకస్మిక పర్యటన చేసి మండల కేంద్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వేములపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన హరితాహారం నర్సరీ, పల్లెపకృతి వనం, తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం పనులను పరిశీలించిన కలెక్టర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గజగంటి శ్రవణ్‌తో నర్సరీలో పెంచుతున్న మొక్కల సంఖ్య నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. పల్లె పకృతి వనంలో ఖాళీ స్థలంలో మొక్కలను నాటి క్రీడా ప్రాంగణంలో అసంపూర్తిగా ఉన్నటు వంటి పనులను పూర్తిచేసి క్రీడాకారులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధిహామీ సిబ్బందితో సమీఓ సమావేశం నిర్వహించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని గ్రామాల వారీగా జూన్ నుండి ఇప్పటి వరకు ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయకట్టు ప్రాంతంలో ప్రస్తుతం ఉపాధి పనులు జరగడం లేదని, కూలీలకు పని కల్పించే విధంగా కొత్త పనులను సత్వరమే గుర్తించాలని సూచించారు. కాల్వ పనులు మినహాయించి గ్రామాలలో మిగిలిన ఏఏ పనులు చేయవచ్చో గుర్తించి వెంటనే కూలీలకు ఉపాధి కల్పించాలని సూచించారు. వ్యవసాయ సీజన్లో కూలీలకు ఉపాధి కల్పించినట్లయితే ఈ పద్ధతిని జిల్లా అంతటా అమలు చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీతకృపయ్య, ఎంపిడిఓ అజ్మీరాదేవిక, ఎంపిఓ సంగీత, గ్రామపంచాయతీ సర్పంచ్ చిర్ర మల్లయ్య, ఎంపిటిసి చలబట్ల చైతన్యప్రణీత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గజగంటి శ్రవణ్‌తో పాటు ఉపాధిహామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటి విజయభాస్కర్‌రెడ్డి జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

*పెద్దవూర, మార్చి 18 ప్రభాతవార్త:*



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండల కేంద్రంలో స్వర్గీయ దివంగత నేత పెద్దవూర సర్పంచ్ కర్నాటి విజయభాస్కర్‌రెడ్డి జయంతి సందర్భంగా కెవిబిఆర్ యువసేన ఆహ్వానం మేరకు విచ్చేసిన నల్లగొండ ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి కర్నాటి జయంతి సందర్భంగా కెవిబిఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. తదానంతరం కేక్‌కట్ చేసి, జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం ఎంపీపీ భగవాన్‌నాయక్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వెనిగండ్ల పిఏసిఎస్ చైర్మన్ కెవి రామారావు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, నందికొండ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ ఆర్‌కె.రమేష్, రమావత్ మంగ్తనాయక్, ఆదాసు విక్రమ్, రమావత్ మోహన్‌నాయక్, నిడమనూర్ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ అంకతి వెంకటరమణ, సుంకిశాల సర్పంచ్ రామకృష్ణనాయక్, పెద్దవూర ఉపసర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, మిట్టపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ కృష్ణారావు, మండల టిఆర్ఎస్ యువ నాయకులు వినయ్‌రెడ్డి, కెబివిఆర్ యువేన నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

*పెద్దవూర, మార్చి 18 ప్రభాతవార్త:*



మార్చి30న పెద్దవూర మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బీసీ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్ పిలుపునిచ్చారు. పెద్దవూర పట్టణ కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీసీల ఏకీకరణే లక్ష్యంగా బీసీ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగే జనగణనలలో బీసీ కులగణన చేపట్టాలని బీసీల రిజర్వేషన్లు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దవూర మండల కేంద్రంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్ నియోజకవర్గ యువజన విద్యార్థి సంఘం అధ్యక్షులు మొర మధుయాదవ్, జోగు రమేష్, బెజవాడ అనిల్‌గౌడ్, పులిచర్ల గ్రామ ఉపసర్పంచ్ బొడ్డుపల్లి చిరంజీవి, లాల యాదవ్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

*గుర్రంపోడ్, మార్చి 18, ప్రభాతవార్త :*



నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడ్ మండల కేంద్రము రెడ్డి ఫంక్షన్ హాల్ నందు జువ్విగూడెం (తానేధార్‌పల్లి) గ్రామ వాస్తవ్యులు గుర్రం హన్మంతు కుమారుడు రవి కుమార్ రేణుక వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి. కోటిరెడ్డి వీరితోపాటు గుర్రంపోడ్ జడ్పిటిసి గాలి సరిత రవికుమార్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, జిల్ల రైతు బంధు సమితి సభ్యులు కంచర్ల విజయేందర్‌రెడ్డి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రావులపాటి భాస్కర్, మండల రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ బల్గూరి నగేష్, మాజీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుండెబోయిన కిరణ్ కుమార్ యాదవ్, మండలంలోని పలు గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణపై అలసత్వం ప్రదర్శించవద్దు

**- అదనపు జెసి కుష్బూగుప్త**

*త్రిపురారం, మార్చి 18 ప్రభాతవార్త*



తెలంగాణకు హరితహారంలో భాగంగా గ్రామాల్లో వననర్సరీల్లో పెంచే మొక్కల సంరక్షణ బాధ్యత స్థానిక అధికారులదేనని, నర్సరీ లేని వాళ్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూగుప్త అన్నారు. శనివారం త్రిపురారం మండలం బాబుసాయిపేట, దుగ్గేపల్లి గ్రామాల్లో వన నర్సరీలు, వర్మికంపోస్ట్, కంపోస్ట్ షెడల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అయా గ్రామాలకు నిర్ధేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను పెంచుతున్నారా?లేదా అనే విషయాలను పరిశీలించడంతో పాటు మొక్కల రకాలు, వాటి సంరక్షణ ఎదుగుదలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వన నర్సరీల పర్యవేక్షణ పూర్తిగా స్థానిక అధికారులదేనన్నారు. త్రిపురాంలో జరుగుతున్న ఉపాధి హామీల పనులను పరిశీలించి కూలీలతో మాటాల్లడి కేంద్ర ప్రభుత్వం నూతన సాంకేతికతకు అనుగుణంగా నిర్ధేశిత సమయం వరకు పనిచేసి గరిష్ట వేతనం పొందాలనానరు. అన్‌లైన్ మస్టర్‌లో రెండు పూటల హాజరు తీసకునేలా చూడాలన్నారు. అమె వెంట ఎంపిడిఓ అలివేలుమంగమ్మ, ఎంపిఓ దూపాటి బిక్షంరాజు, ఎపిఓ సూరానాయక్, పంచాయతీ కార్యదర్శులు అర్.వెంకటేశ్వర్లు, కంచి రమేష్, శ్రీనివాస్, టిఎ అలీ, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

*మిర్యాలగూడ రూరల్, మార్చి 18 ప్రభాతవార్త*



స్వయం సహాయ సంఘాల పటిష్టతో పాటు సంఘ సభ్యుల అర్థికాభివృద్ధికి, వారి స్వయం ఉపాధికి కృషి చేస్తున్న తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఐకెపి వివోఎల మండల అధ్యక్షురాలు కె.లక్ష్మి కోరారు. తెలంగాణ ఐకెపి వివోఎల యూనియన్ అధ్వర్యంలో తమ న్యాయమైన సమస్యల పరిష్కరం కొరకు గతంలో వివిధ రకాలుగా నిరసన వ్యక్తం చేసినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. సిఐటియు ఎంఅర్ఎస్‌కెవి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈనెల 16 నుండి 18 వరకు మిర్యాలగూడ మండల సమాఖ్య 1,2ల పరిధిలో పనిచేసే 82 మంది వివోఎల టోకెన్ సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వివోఎలు స్త్రీశక్తి భవనం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షులు శేఖర్, కార్యదర్శి చంద్రకళ, కోశాధికారి బి.జానులు మాట్లాడుతూ కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, 10లక్షల సాధారణ భీమా, అరోగ్య సౌకర్యం కల్పించాలని, అన్‌లైన్ వర్క్ రద్దు చేయాలని, గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి నెల రెగ్యులర్‌గా వేతనాలు ఇవ్వాలని, మహిళా సంఘాల సభ్యులకు 5లక్షల భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి సుహసిని, లక్ష్మిపార్వతి, నాగలక్ష్మి, రేణుక, శంకర్, శౌరమ్మ, స్రవంతి, వెంకటరమణ, వాల్యా, ధైద యశోద, స్వాతి, మాధవి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాల ఉత్పత్తులపై అవగాహన

*త్రిపురారం, మార్చి 18 ప్రభాతవార్త*

మారుతున్న అహారపు అలవాట్లలో భాగంగా చిరుధాన్యాల వినియోగం పెంచాలని సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్‌రావు అన్నారు. ప్రపంచ చిరుధాన్యాల దినోత్సవం సందర్భంగా శనివారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాటాల్లడుతూ రైతులు స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయం ఉపాధి రంగాలతో అర్థికాభివృద్ధిని సాధించేందుకు చిరుధాన్యాలతో చేసిన ఉత్పత్తులను విక్రయించాలన్నారు. అందుకు అవసరమైన మార్కెటింగ్, సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి, సలహాలు సూచనలు శాస్త్రవేత్తలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె.చంద్రశేఖర్, పల్లవి, సాయికిరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

**నలుగురికి గాయాలు**

*కేతేపల్లి, మార్చి 18, ప్రభాతవార్త :*





శనివారం సుమారు 10 గంటలకు విజయవాడ నుండి హైద్రాబాద్ వైపు వెళ్తున్న కారు నెంబర్ టిఎస్09ఎఫ్ఎన్310ను దొప్పలపూడి శ్రేయాస్ కారు నడుపుతుండగా, అట్టి కారులో కరణం ప్రీతి తండ్రి పద్మనాయుడు, చేకూరి సరిత, దివి పద్మావతి, దీవి విశ్వవిక్యాత్‌లు ఉన్నారు. వారు ప్రయాణిస్తున్న కారును మార్గ మధ్యలో కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామం వద్దకు రాగానే సుమారు 12.45 ని.లకు గుర్తు తెలియని వాహనం డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపి కారును ఢీకొట్టగా కారు పల్టీలు కొట్టగా కారులో ఉన్న కరణం ప్రీతి తండ్రి పద్మానాయుడు, వయస్సు 21 సంవత్సరాలు, కులం కమ్మ విద్యార్థి రెసిడెన్షియల్ ఆఫ్ యుఎస్ తలకు బలమైన గాయం అయి, అక్కడిక్కడే మరణించింది. మరియు కారులో ఉన్న వారికి రక్త గాయాలు అయినాయి. కావున ఎన్.శ్రీనివాస్ ఏఎస్ఐ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించనైనది.

## మారుతున్న వాతావరణం.. రైతుల గుండెల్లో గుబులు

*త్రిపురారం, మార్చి 18 ప్రభాతవార్త*

అయకట్టు పరిధిలో వరి సాగు చేస్తున్న రైతులకు ప్రస్తుత వాతవరణంలో జరుగుతున్న మార్పులతో పాటు, ఉరుములు మెరుపులతో రైతుల గుండెల్లో గుబులు పుడుతుంది. ప్రస్తుతం బోర్లు, బావుల క్రింద సాగు చేసిన పంటల కోతలు ప్రారంభించడంతో పాటు కాలువ కింద వేసిన పంటలు ఈతలు మొదలుపెట్టి గింజ పోసుకునే సమయంలో అకాల వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ సూచనల మేరకు రైతులు కంగారు పడుతున్నారు. యాసంగి సీజన్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు వర్షాలు రాకపోవడంతో, వారబందీ పద్ధతిలో సాగు నీటి విడుదల చేయడంతో సన్నాలు, దొడ్డు రకాల పంటలు అశించిన ఎదుగుదల లేకపోవడంతో రైతులు అశించిన స్థాయిలో దిగుబడులు రావేమో అని అందోళన చెందుతున్న తరుణంలో ప్రస్తుత అకాల వర్షాలు తమకు నష్టం చేస్తాయని రైతులు అందోళన చెందుతున్నారు. ప్రభుత్వం పంటల భీమా పథకం వర్తింప చేయకపోవడంతో పాటు, పంట నష్టపరిహాలను గత కొంతకాలంగా చెల్లించకపోవడంతో దేవుడిపై బారమేసి రైతులు అకాశం వైపు

# పరీక్షల రద్దుతో నిరుద్యోగుల ఆందోళన

**నిరాశకు గురి చేసిన ప్రశ్నాపత్రాల లీకేజి**

**ఆర్థికంగా నష్టపోయామంటున్న అభ్యర్థులు**

*నడిగూడెం, మార్చి 18 (ప్రభాతవార్త)*

అన్ని పనులు పక్కకు పెట్టారు. అహర్నిశలు కష్టపడ్డారు. నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టారు. ప్రైవేట్ ఉద్యోగాలు సైతం మానేసి పోటీ పరీక్షల ప్రిపరేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారు. ఎలాగైనా ఉద్యోగం సాధించాలని నిరంతరం శ్రమించారు. తల్లిదండ్రులు ఎంతో చెమటోడ్చి వ్యయప్రయాసలకు లోనై చదివించారు. ఖర్చుకు సైతం వెనుకాడకుండా పిల్లలను కోచింగ్‌లకు పంపి చదివించారు. ఎంతో కాలం తరువాత పోటీ పరీక్షల నోటిఫికేషన్లు ప్రభుత్వం జారీ చేయడంతో అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకోవద్దనే ఉద్దేశ్యంతో ఎంతో ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతీ యువకులు పేపర్ల లీకేజీ వ్యవహారం బట్టబయలు కావడంతో లక్షలాది మంది నిరుద్యోగులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్షల పేపర్ల లీకేజీకి వ్యవహారం ఒక్కొక్కటిగా బయటకు వస్తుండడంతో ఇంత తతంగం జరిగిందా అని ముక్కు మీద వేలేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ అసమర్థత, అధికారుల నిర్లక్ష్యం లీకేజీకి కారణమని బహిరంగంగా చెబుతున్నారు. టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగ పరీక్ష పేపర్ల లీకేజి నిరుద్యోగులను తీవ్ర మనస్థాపానికి గురి చేసింది. ఇప్పటి వరకు నాలుగు పరీక్షలను రద్దు చేస్తున్నట్లు కమిషన్ ప్రకటించింది. గ్రూప్ - 1 ప్రిలిమ్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ), డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(డిఏవో), ఏఈ అర్హత పరీక్షలు రద్దు చేస్తూ టిఎస్‌పిఎస్‌సి నిర్ణయించింది. మరో మూడు పరీక్షలపై నిర్ణయం తీసుకోలేదు. ఈ ఏడాది జూన్ 11న గ్రూప్ - 1 ప్రిలిమ్స్ నిర్వహిస్తామని ఆ తరువాత మెయిన్స్ నిర్వహిస్తామన్నారు. పరీక్ష తేదీలు మాత్రం ఖరారు కాలేదు. మరో మూడింటిపై సందేహాలు కొనసాగుతున్నాయి. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేయడంతో నిరుద్యోగుల ఆశలన్నీ అడియాశలయ్యాయి. పరీక్ష నిర్వహణకు ఎంత కాలం పడుతుందో, ఇంకెన్ని రోజులు ప్రిపేర్ కావాలో అర్థం కావడం లేదంటున్నారు. ఇంతకు ముందున్న ఏకాగ్రత తిరిగి ప్రిపేర్ కావడానికి ఉండదంటున్నారు. 2011లో గ్రూప్ - 1 నిర్వహించారు. పలు కారణాలతో 2017లో ఎట్టకేలకు నియామకాలు పూర్తిగావించారు. దశాబ్ద కాలం తరువాత గ్రూప్ - 1 నోటిఫికేషన్ జారీ చేయగా ప్రశ్నాపత్రాల లీకేజి తీవ్రంగా నష్టపరిచిందని నిరుద్యోగులు వాపోతున్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీకి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని పలు చోట్ల ఆందోళనలు చేశారు. ఇంత దారుణంగా ప్రశ్నాపత్రాల లీకేజి ఎప్పుడూ కాలేదంటున్నారు. నిరుద్యోగులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ వయోపరిమితి దాటిపోతుందని ఆందోళన చెందుతున్న నేపథ్యంలో పోటీ పరీక్షలకు దరఖాస్తులు చేసుకుని ఉద్యోగాలు సాధించాలని నిరంతరం శ్రమించారు. ప్రశ్నాపత్రాల లీకేజి వారిని తీవ్ర మనస్తాపానికి గురి చేసింది. ప్రశ్నాపత్రాలు లీకవుతుండడంతో టిఎస్‌పిఎస్‌సిపై నిరుద్యోగులు నమ్మకాన్ని కోల్పోతున్నారు. ప్రభుత్వం, కమీషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

***సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి: వంగవీటి శ్రీనివాసరావు, జిల్లా బిజెపి వాణిజ్య సెల్ కన్వీనర్***



టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే పేపర్ల లీకేజి జరిగింది. చైర్మన్, సభ్యు లందరినీ తొలగించి ప్రాసిక్యూట్ చేయాలి. సిట్‌తో విచారణ చేస్తే న్యాయం జరగదు. నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగింది. లీకేజీలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. 2016లో కూడా టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజి జరిగింది. కొంత కాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తీరని నష్టాన్ని కలిగించింది. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించకపోతే నిరుద్యోగులకు న్యాయం జరగదు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించ డం లేదు. రానున్న రోజుల్లో నిరుద్యోగులు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

*కోదాడ రూరల్, మార్చి 18 (ప్రభాతవార్త)*

గంగాభవాని మాత, లింగమంతుల స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ కలగాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మండలంలోని గంగాభవాని మాత, లింగమంతుల స్వామి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో జరిగే జాతరలను పట్టించుకున్న నాథుడే లేరన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాంతాలు, వర్గాల వారీగా జరిగే జాతరలకు ప్రభుత్వ ప్రాధాన్యత లభించిందన్నారు. మతాలకతీతంగా ప్రభుత్వమే కార్యక్రమాలు నిర్వహించడమనేది తెలంగాణలో మినహా మరెక్కడా లేదన్నారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింత కవిత రాధారెడ్డి, నాయకులు వెంపటి మధుసూదన్, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, బెజవాడ శ్రవణ్, మల్లెల పుల్లయ్య, చిర్ర ముత్తయ్య, గ్రామశాఖ అధ్యక్షులు సతీష్, నాయకులు నిరంజన్, మల్లెల పిచ్చయ్య, పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ పాల్గొన్నారు.



## జన ఆరోగ్య సమితి నెలవారీ సమీక్షా సమావేశం

*అనంతగిరి, మార్చి 18 (ప్రభాతవార్త)*

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జన ఆరోగ్య సమితి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డాక్టర్ రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందిస్తున్న సేవల గురించి కమిటీ సమావేశంలో వివరించారు. ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని ఆరోగ్య సేవలను సక్రమంగా వినియోగించు కోవాలని. వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు మరింత ఆరోగ్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్‌లను అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు అల్పాహారం, పండ్లు అందజేస్తామని ఎంపిపి, సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీడీవో విజయ, ప్రధానోపాధ్యాయులు రామతులసి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంగ, పిహెచ్ఎన్ కృష్ణవేణి. ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధి పథకాలపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు: కలెక్టర్

*మునగాల, మార్చి 18 (ప్రభాతవార్త)*

ప్రభుత్వ అభివృద్ధి పథకాల అమలుపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ వెంకట్రావ్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయ పరిసరాలను పరిశీలించి మాట్లాడారు. మండలంలో ప్రభుత్వ స్థలాలు, భూములను గుర్తించి వాటిని కాపాడాలన్నారు. రానున్న వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. విధుల పట్ల అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధరణి పోర్టల్ సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, తహసీల్దార్ జవహర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, రాధారెడ్డి, సంజీవరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

*అనంతగిరి, మార్చి 18 (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మంజూరైన రూ. 10 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రా రజిత, పంచాయితీ కార్యదర్శి మౌలానా, మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు, పిఏసిఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, కొల్లు సుబ్బా రావు, బుర్రా చినవెం కన్న, గుండ్లపల్లి వెంకన్న, మేళ్లచెరువు గుర వయ్య, నాగమల్లేశ్వంరావు, నాగేంద్ర, గ్రామపంచాయితీ సిబ్బంది, పాల్గొన్నారు.



## హోమియోపతితో సంపూర్ణ ఆరోగ్యం



*కోదాడ టౌన్, మార్చి 18 (ప్రభాతవార్త)*

హోమియోపతి వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఇవిరెడ్డి విద్యా సంస్థల చైర్మన్ ఎస్ఎస్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల సంపూర్ణ హోమియో వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. హోమియో వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులు శాశ్వతంగా తగ్గిపోతాయన్నారు. ఈ సందర్భంగా 100 మంది రోగులకు ఉచిత చికిత్సను అందించి రూ. 30 వేలు విలువ చేసే మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. సంయుక్తరాణి, డాక్టర్ లావణ్య, డాక్టర్ వాసవి, శిబిర నిర్వాహకులు రామకృష్ణ, అనిత దంపతులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాయపూడి వెంకటనారాయణ, డాక్టర్ సుధీర్, కోదాడ రచయితల సంఘం అధ్యక్షుడు పుప్పాల కృష్ణమూర్తి, రచయితలు రాజా, అధ్యాపకులు ఎస్. రమేష్, భువనేశ్వరి, రామయ్య పాల్గొన్నారు.

## పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలి

*కోదాడ రూరల్, మార్చి 18 (ప్రభాతవార్త)*



అందని ద్రాక్షగా ఉన్న కార్పొరేట్ వైద్య సేవలు పేదలకు సైతం అందించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని హుజూర్‌నగర్ బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన అరుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలు అధికంగా ఉన్న కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో పేద, మధ్య తరగతి వర్గాలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం శుభసూచికమన్నారు. ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించి అరుణ హాస్పిటల్ యాజమాన్యం మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు కొండ రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగోని వెంకటనారాయణగౌడ్, ఎంపిపి కవితారెడ్డి, నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, డిఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, చందు నాగేశ్వరరావు, కెఎల్ఎన్ ప్రసాద్, కారింగుల అంజి, కందుల చంద్రశేఖర్, బెజవాడ శ్రవణ్, మేదర లలిత, అలవాల అపర్ణ వెంకట్, ఖదీర్, వంటిపులి శ్రీనివాస్, సంపెట ఉపేందర్, గంధం పాండు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

*కోదాడ టౌన్, మార్చి 18 (ప్రభాతవార్త)*

మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీనగర్‌లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన 560 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక పెరిక హాస్టల్‌లో లాటరీ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నందున డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కొరకు దరఖాస్తులు చేసుకున్న వారంతా హాజరు కావాలని కోరారు.

## అభ్యర్థులకు న్యాయం చేయాలి

*నడిగూడెం, మార్చి 18 (ప్రభాతవార్త)*

టిఎస్‌పిఎస్‌సి పేపర్ల లీకేజీతో ఎంతో మంది అభ్యర్థులు నష్టపోయినందున వారికి న్యాయం చేయాలని మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పేపర్ల లీకేజి జరిగిందని విమర్శించారు. అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. భవిష్యత్‌లో సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

**వర్ధంతి సభను విజయవంతం చేయాలి**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని ఈ నెల 19న ఘనంగా నిర్వహించాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. గ్రామాల్లో ప్రచారం నిర్వహించి సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించామన్నారు. . ప్రథమ వర్ధంతి సభకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు రాఘవులు, రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా సీపీఎం నాయకులు హాజరవుతున్నందున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సంక్షేమ పథకాల సమాచారం ప్రజాప్రతినిధులకు అందజేయాలి



మండల పరిషత్ సమావేశంలో
ఎంపిటిసిల డిమాండ్

నేరేడుచర్లరూరల్ మార్చి 18 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజా ప్రతినిధులకు అందజేయాలని పలువురు ఎంపిటిసిలు మండల పరిషత్ సమావేశంలో డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం అధ్యక్షతన మండలపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పెంచికల్‌దిన్న ఆ రోగ్యకేంద్రం సూపర్‌వైజర్ వరమ్మ గత డిసెంబర్ నుండి ఫిబ్రవరి నెలాఖరు వరకు ఆరోగ్యకేంద్రంలో చేపట్టిన పనుల వివరాలను తెలుపుతుండగా పెంచికల్‌దిన్న ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాల వివరాలను నివేదికలో ఎందుకు పొందుపరచలేదని ప్రశ్నించారు. సమావేశానికి వారం ముందు తాము కంటి వెలుగు కార్య క్రమం నివేదికను ఇవ్వాలని కోరినట్లు సమావేశం దృష్టికి తెచ్చారు. అయినా సమాచారం ఇవ్వకుండా అధికారులు దాటవేయడంపట్ల అధికారులు ఆగ్రహం వ్యక్తం చే శారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాల అమలుపై ప్రశ్నించే అధికారం తమకు లేదా అని ప్రశ్నించారు. ఎంపిడివో శంకరయ్య జోక్యం చేసుకుంటూ ప్రజాప్రతినిధులు ఎవరు సమాచారం కోరినా సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి కంటి వెలుగు పథకం పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నేరేడుచర్ల మండలంలో 26 రేషన్‌దుకాణాలు ఉన్నాయని, 5చోట్ల నూతన డీలర్ నియామకం జరిగిందని తహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మండలంలో 17మంది సర్పంచ్‌లకు గాను ఒకరిద్దరు మినహా మిగతా సర్పంచ్‌లు గైర్హాజర్ కావడంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశంలో తప్పనిసరిగా పాల్గొని సమస్యలపై చర్చించి పరిష్కరించే విధంగా కృషి చేయా లని వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ కోరారు. నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన నాగండ్ల శ్రీధర్‌ను ఎంపిడివో శంకరయ్య సమావేశానికి పరిచయం చేయగా నాగండ్ల శ్రీధర్ మాట్లాడుతూ ప్రజాప్రతి నిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని, తన నియా మకానికి సహకరించిన హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి కృతజ్ఞ తలు తెలిపారు.

## నిరుపేదల సంఘం దీక్షకు బిఎస్‌పి మద్దతు



నేరేడుచర్లటౌన్ మార్చి 18 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని నిరుపేదలసంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష శుక్రవారం 20వరోజు బహుజన సమాజ్‌పార్టీ మద్దతు తెలిపింది. ఈ దీక్షలోబహుజన సమాజ్‌పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మంద రవి, నియోజకవర్గ మహిళ కన్వీనర్ మొండెం రమణ, నియోజకవర్గ కోశాధికారి సయ్యద్ హుస్సేన్, బిఎస్‌పి మండల కన్వీనర్ వాసా కరుణాకర్, వాసా పల్లయ్య, ఉపేంద్ర, కుమ్మరి లక్ష్మయ్య, లక్ష్మయ్య, సత్యమ్మ, షేక్ కతీజా, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవం



దామరచర్ల మార్చి 18 (ప్రభాతవార్త)

మండలంలోని కొండ్రపోల్ గ్రామంలో శనివారం నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ధ్వజ స్థంభ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలతో ఊరంతా జాతర మహోత్సవాన్ని తలపించేలా వేలాదిగా భక్తులు తరలివచ్చి ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డిప్రత్యేకంగా హాజరై పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. వీటితోపాటు పాత రామాలయం ఉమ మహేశ్వరస్వామిదేవాలయాలలో సైతం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురుగు నీరు



నడిగూడెం, మార్చి 18 (ప్రభాతవార్త)

మండలంలోని బృందావనపురం గ్రామంలో ప్రధాన రహదారిపై మురుగు నీరు ప్రవహిస్తుండడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. రోడ్డు పక్కన ఉన్న మురుగు కాలువలో నీరు రోడ్డుపైకి వస్తుంది. నీరు నిల్వ ఉండి రోడ్డుపైకి రావడంతో దుర్వాసన వస్తుంది. దోమలు ముసురుతున్నాయి. ఈ క్రమంలో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని మండల టిడిపి నాయకులు దొంతగాని శ్రీనివాస్ అన్నారు. దోమల కారణంగా జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్నందున మురుగు నీరు ప్రవహించకుండా నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నేరేడుచర్లటౌన్ మార్చి 18 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలం దాసారం ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంఈవోగా కార్తీక్, ప్రధానోపాధ్యాయులుగా దివ్యశ్రీ, ఉపాధ్యాయులుగా సహస్ర, రోహిత, మనీషా, శశాంక్, సింధుజ, షమీం, వైష్ణవి, యశ్వంత్, లక్ష్మణ్‌లు వ్యవహరించారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు నాయిని సుధాకర్, ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, గొర్రె పుల్లయ్య, సిబ్బంది వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం



మునగాల, మార్చి 18 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాథ మానసిక వికలాంగ కేంద్రంలో మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన పోలంపల్లి పాపారావు, రోహిణి దంపతుల కుమారుడు జైవిష్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పోలంపల్లి దాత పోలంపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా మనవడు జైవిష్ పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, బిసి విద్యార్థి సంఘం నాయకులు అలవాల నరేష్, పోలంపల్లి ఉపేందర్, దొంతగాని నాగరాజు, కురాట్ల ఉపేందర్, సురగాని పరశురాం, బడేటి సాయికుమార్, కేసగాని రమేష్, పోలంపల్లి కృష్ణ, పోలంపల్లి సతీష్, దొంతగాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉద్యోగ భవిష్యత్‌కు సమష్టి బాధ్యత వహించాలి



నేరేడుచర్లరూరల్ మార్చి 18 (ప్రభాతవార్త)

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టి బాధ్యత వహించాలని దిర్శించర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు కోరారు. 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సందర్భంగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ కమిటీ సమావేశంలోమాట్లాడుతూ విద్యార్థులకు మొదటి గురువు తల్లిదండ్రులని అన్నారు. మన ఊరు, మనబడి కార్య క్రమం ద్వారా పాఠశాలలో మెరుగైన వసతులు సమకూరుతున్నందున తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనంతరం విద్యానాణ్యత మెరుగుదల, అభ్యాసన ఫలితాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు కుంటిగొర్ల సైదులు, వరాల సైదులు, ఉపాధ్యాయులు వి.శ్రీనివాసరావు, జె.శ్రీనివాస్, ఎ.అశోక్‌కుమార్, ఎన్.విజయ్‌కుమార్, ఎం.యాదగిరి, ఎన్.కోటిరెడ్డి, ఎస్.కె.సబియా, వెంకటకృష్ణ పాల్గొన్నారు.



## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి మార్చి 18 (ప్రభాతవార్త)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు,

## పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

నడిగూడెం, మార్చి 18 (ప్రభాతవార్త)

పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి అన్నారు. మండలంలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మన ఊరు - మన బడి పనులు పాఠశాలలో ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సౌకర్యాలన్నీ కలుగుతాయన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు తల్లిదండ్రులు సహకరించాలన్నారు. పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



శాలిగౌరారం, మార్చి 18 (ప్రభాతవార్త)

తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని శాలిగౌరారం మండల వివోఎలు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సమాఖ్య కార్యాలయం ముందు విఓఎలు తమ డిమాండ్ల సాధన కోసం ధర్నా చేశారు. తమకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, సాధారణ భీమా, ఆరోగ్య భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడి కార్డులతో పాటు యూనిఫామ్ ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామ సంఘానికి పక్కా భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో వివోఎ సంఘం అధ్యక్షుడు ఎర్ర రాజు, కార్యదర్శి తీరుపారి సైదమ్మ, ఉపాధ్యక్షురాలు ఆకవరం గీతారాణి, కోశాధికారి కల్లూరి రేణుక, సహాయ కార్యదర్శి మారుమోజు పద్మ, సభ్యులు వరలక్ష్మి, మమత, నర్మద, శ్రీకన్య, సుజాత, స్వరాజ్యం, పార్వతి, అంజమ్మ, నాగేశ్వరి, విజయ, నాగరాజు, శంకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు సంక్షేమ పథకాలు



శాలిగౌరారం, మార్చి 18 (ప్రభాతవార్త)

తెలంగాణలోని ప్రతి గడపకు సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌లు పేర్కొన్నారు. శనివారం భైరవునిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ వాడపల్లి సాయిలు, విద్యాకమిటీ చైర్మన్ వాడపల్లి నర్సింహలతో పాటు 10 మంది ముదిరాజ్, యాదవ్ కులస్తులు శుక్రవారం రాత్రి మంత్రి జగదీష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎంపి, ఎమ్మెల్యేలు గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ముదిరాజ్, యాదవ సంఘాల భవన నిర్మాణాల కోసం రూ. 5 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దండ నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ డైరెక్టర్ ఏమిరెడ్డి నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీశైలం, కదారి మల్లయ్య, పులిచర్ల రవి, శంకర్, సైదులు, రాములు, బ్రహ్మయ్య, వెంకన్న, రమేష్, స్వామి, కృష్ణ, మహేష్, రాంరెడ్డి పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న టిఎస్‌పిఎస్‌సి

నల్లగొండ టౌన్, మార్చి 18 (ప్రభాతవార్త)



నిరుద్యోగుల జీవితాలతో టిఎస్‌పిఎస్‌సి చెలగాటమాడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. చేతకాని అసమర్ధ ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బిజెపి ఆధ్వర్యంలో పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తూ అరెస్టు అయిన బిజెపి నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, బండారు ప్రసాద్, దాసోజు యాదగిరిచారి, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, మొరిశెట్టి నాగేశ్వరరావు, పాలకూరి రవిగౌడ్, పోతేపాక లింగస్వామి, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, కంకణాల నాగిరెడ్డి, అయితరాజు సిద్ధు, చర్లపల్లి గణేష్, బొజ్జ నాగరాజు, దాసరి సాయి, మహేష్, నెవర్స్ నీరజ, దేవి, హైమావతి, తార తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



నల్లగొండ టౌన్, మార్చి 18 (ప్రభాతవార్త)

తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ నూతన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి మత్స్యగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిమళ్ల కొండల్‌రావు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు వంటల సోమయ్య, వలిగొండ కృష్ణ, గుర్రం వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, శంతన్, కరీముల్లా, సుజాత, లూర్దుమేరి, సీతారా ములమ్మ, సీతక్క, అద్దంకి జ్యోతి, పురుషోత్తంరాజు, కిరణ్‌కుమార్, భిక్షం, అంజిరెడ్డి, సురేష్‌కుమార్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాలిగౌరారం సీఐ రాఘవరావుపై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ టౌన్, మార్చి 18 (ప్రభాతవార్త)



ఏబీవీపీ నాయకురాలు హరిత ను చేయి పట్టి అనాగరికంగా ప్రవర్తించిన శాలిగౌరారం సీఐ రాఘవ రావుపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిల్లా ఎస్పీ కె. అపూర్వరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, పాలకూరి రవిగౌడ్, కంచర్ల సాగర్‌రెడ్డి, ఎస్‌కె పాషా, మంగళపల్లి కిషన్, మహేష్ ఉన్నారు.

## విఓఎల సమస్యలు పరిష్కరించాలి



నిడమనూరు, మార్చి 18 (ప్రభాతవార్త)

ఐకెపి, వివోఎల సమస్యలు పరిష్కరించాలని మండల వివోఎల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు గత మూడు రోజులుగా ధర్నా చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల విఓఎల సంఘం అధ్యక్షురాలు షేక్ సఫియా మాట్లాడుతూ తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, సాధారణ భీమా, ఆరోగ్య భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడి కార్డులతో పాటు యూనిఫామ్ ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామ సంఘానికి పక్కా భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బొజ్జ చిన్న మాదిగ, చింతమళ్ల సాంబమ్మ, ఉప్పరి మొగులయ్య, కాట్నం లలిత, చిలుముల జయమ్మ, మల్లిక, నాగసీత, మండలి రాధ, సుజాత, రజిత, వెంకటేశ్వర్లు, పద్మజ, సరోజన, మారేమ్మ, జనసమ్మ, జ్యోతి, సబీనా, సునీత, మంగ, సతీష్‌రెడ్డి, వెంకటరమణ, స్వాతి, శ్రీజ, మానస తదితరులు పాల్గొన్నారు.

## మండల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ డైరెక్టర్ల అవగాహన సదస్సు

నాంపల్లి, మార్చి 18 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో మండల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మండలంలోని డైరెక్టర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ గాలెంక విజయ్‌కుమార్ డైరెక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర, రైతు షేర్ క్యాపిటల్ వాటా ధనం గురించి, రైతు మెంబర్‌షిప్ గురించి, ప్రతి డైరెక్టర్ రైతులకు అవగాహన కల్పించి వారితో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ మెంబర్‌షిప్ తీసుకునే విధంగా చైతన్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు నరసింహ, యాదయ్య, వెంకటయ్య, భాస్కర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌పిఎస్‌సి కమీషనర్‌ను తొలగించాలి

మునుగోడు, మార్చి 18 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ ఉద్యోగ అర్హత పరీక్షల పత్రాలను లీక్ చేయడంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషనర్ జనార్ధన్‌రెడ్డిని ఆ పదవి నుండి వెంటనే తప్పించాలని ఎబివైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందున్న నిరుద్యోగ యువత ప్రభుత్వంపై అనేక సందర్భాల్లో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ వస్తున్న తరుణంలో ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా 90 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అర్హత పరీక్షలు నిర్వహిస్తున్న తరుణంలో ప్రశ్నాపత్రాల లీకేజి వ్యవహారం జరగడం యువత మనోభావాలను దెబ్బతీయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. లీకేజీలకు పబ్లిక్ సర్వీస్ కమిషనర్ బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన యువతకు ప్రభుత్వమే అన్ని రకాల వసతులు కల్పించి వెంటనే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎబివైఎఫ్ మండల ఉపాధ్యక్షులు పులకరం ఆంజనేయులు, ఈదులకంటి కైలాసం, కటుకూరి లింగస్వామి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసమర్ధతోనే పేపర్ లీకేజి



మర్రిగూడ, మార్చి 18 (ప్రభాతవార్త)

ప్రభుత్వ అసమర్ధత, నిర్లక్ష్యంతోనే టిఎస్‌పిఎస్‌పి పరీక్షా పేపర్లు లీకేజి జరిగిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 లక్షల మంది నిరుద్యోగ యువత జీవితాలతో ప్రభుత్వ యంత్రాంగం చెలగాటమాడుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేకుండా సాధారణ వ్యక్తులు ఇంతటి పెద్ద ఘోరానికి పాల్పడతారా అని ప్రశ్నించారు. కేవలం ఇద్దరు వ్యక్తులు పేపర్ లీకేజీ చేసిన దానికి వ్యవస్థకు సంబంధం లేదని కెటిఆర్ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. వ్యవస్థలోని లోపాలను ఆసరాగా చేసుకుని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దీనిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, నష్టపోయిన నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరారు. పేపర్ లీకేజిపై ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించకపోవడం దారుణమన్నారు. లిక్కర్ స్కాంలో తన కూతురు కవిత ఇర్కుపోతే మంత్రివర్గ సమావేశం పెట్టి చర్చించిన ముఖ్యమంత్రి లక్షలాది మంది యువత జీవిత సమస్య అయిన పేపర్ లీకేజిపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ దోమల వెంకన్న, నాయకులు నెట్టు శ్రీకాంత్, పగడాల లింగయ్య, పుప్పాల యాదయ్య, కొట్టం జంగయ్య, దేవరకొండ సత్తయ్య, ముత్యాలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ఢీకొన్న బైకులు - ఒకరు మృతి

మర్రిగూడ, మార్చి 18 (ప్రభాతవార్త)

ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, ప్రత్యక్ష







సాక్షుల కథనం ప్రకారం మండలంలోని ఎరుగండ్లపల్లి గ్రామానికి శివ, రాజులు ద్విచక్రవాహనంపై మ ర్రిగూడ నుండి ఎరుగండ్లపల్లి గ్రామానికి వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన భార్యాభర్తలు వల్లెంల ముత్తయ్య, ముత్తమ్మలు మర్రిగూడ వైపుకు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న పూరిన గుట్ట మూలమలుపు వద్ద రెండు బైకులు ఎదురెదురుగా వేగంగా ఢీకొన్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులైన ముగ్గురిని మాల్ పీపుల్స్ ఆసుపత్రికి తరలించారు. ముత్తయ్య, శివల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం క్షతగాత్రులను హైదరాబాద్‌కు తరలిస్తుండగా ముత్తయ్య(50) మృతి చెందాడు. ముత్తమ్మ పరిస్థితి కొంచెం మెరుగ్గా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. బైక్‌పై ఉన్న మరో వ్యక్తి రాజును అదుపులోకి తీసుకుని ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్‌ను గద్దె దించాలి: టీపీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి

*పెన్‌పహాడ్, మార్చి 18, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి ఇస్తానని ఉద్యోగాలు కల్పిస్తానని మోసం చేసి పరిపాలన సాగిస్తున్నారని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పి పరిపాలన సాగిస్తున్నారని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి గద్దె దించాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేస్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తనను ఆశీర్వదించి గెలిపిస్తే రైతులకు ఏక మొత్తంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని రైతుల పంటకు ప్రతి కింటాకు 2000 రూపాయలు అందిస్తామని భూమిలేని పేదలకు సంవత్సరానికి 15 వేల రూపాయలను అందిస్తామని పేదలకు 5 లక్షల రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని కుటుంబంలో



ఇద్దరు వృద్దులకు 5 వేల రూపాయలు పెన్షన్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచుపల్లి నాగేశ్వరరావు, షఫీ ఉల్లా, ఎంపీటీసీలు గద్దల నాగరాజు, కొండేటి పవన్, మాజీ ఎంపీటీసీ చింతం వెంకటేశ్వర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు యాట ఉపేందర్, బెల్లంకొండ శ్రీరామములు, మండాది పిచ్చయ్య, గ్రామశాఖ అద్యక్షులు తొగరు వెంకటేశ్వర్లు, నామ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన గంగుల చందు వంశీ యాదవ్

*నల్లగొండ అర్బన్, మార్చి 18, ప్రభాతవార్త :*



నలంద ఫార్మసీ కళాశాల చర్లపల్లి నల్లగొండలో నిర్వహించిన ఎన్‌పిఎల్ 6 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా మొదటి బహుమతి రూ. 10వేలు అందజేసిన గంగుల చందువంశీ యాదవ్ నల్లగొండ జిల్లా యాదవ సంఘము అధ్యక్షులు మరియు వజ్జ శ్రీనివాస్ యాదవ్ నల్లగొండ జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు, జక్కల మల్లేష్ యదవ్ బసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, విశ్వనాధుల శివ, కోఆర్డినేటర్ బి. రాజు మరియు కళాశాల సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# బియ్యం పంపిణీ

*ఆలేరు, మార్చి 18, ప్రభాతవార్త:*



ఆలేరు మండల కేంద్రంలో గొలనుకొండ గ్రామానికి చెందిన చిట్యాల చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బీర్ల ఫౌండేషన్ చైర్మన్ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం ఇంచార్జి బీర్ల ఐలయ్య సహకారంతో కుటుంబానికి శనివారం రోజున బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఐలయ్య ఫౌండేషన్ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం శక్తితో యువత ఎదగాలి

*ఆలేరు, మార్చి 18, ప్రభాతవార్త:*

స్వయం శక్తితో యువత ఎదగాలని బహదూర్ పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ, బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ కుండే సంపత్‌లు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో బహదూర్ పేటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు రాయపురం శ్రీను పోటో స్టూడియోను వైఎస్‌కే బేకరీ ముందు నూతన శ్రీను డిజిటల్ పోటో స్టూడియోలు శనివారం న ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గజరాజు ప్రకాష్, కడకంచి శ్రీనివాస్, పర్శి నరేష్, రాయపురం బాస్కర్, దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

*ఆలేరు, మార్చి 18, ప్రభాతవార్త:*



ఆలేరు పురపాలక సంఘం మొదటి వార్డుకు చెందిన దొమ్మట బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో తన బృందం తో శనివారం రోజున కుటుంబాన్ని పరామర్శించి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వార్డు కౌన్సిలర్ చింతల ఫణీ శ్రీనివాస్‌రెడ్డి, దారపు శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు కలకుంట్ల లోకేష్, యూత్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ కాసుల బాస్కర్, రాంలక్ష్మణ్, శ్రీను, వెంకటేశ్, మైనారిటీ టౌన్ అద్యక్షులు ఎండీ బాబా, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీర్ల



*ఆలేరు, మార్చి 18, ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ కేంద్రంలో బీసీ కాలనీకి చెందిన వస్పరి సాగర్, శ్రావణిల స్థానిక లక్ష్మీ గార్డెన్‌లో జరిగిన వివాహాలకు ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య శనివారం రోజున హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కర్రే అజయ్, వస్పరి చంద్రయ్య, కరుణాకర్, బాలదే సిద్దులు, వస్పరి సతీష్, ఇక్కిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమంపై కళాజాత

*అర్వపల్లి, మార్చి 18, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో శనివారం సాంస్కృతి సారధి ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీం లీడర్ మేడిపల్లి వేణు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు, పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మీ, పోతరాజు, శిరీష, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కలెక్టర్ వినతి

*మిర్యాలగూడ అర్బన్, మార్చి 18 ప్రభాతవార్త*

అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి వినతిపత్రానికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు అధికారులకు విన్నవించామని అయన నేటికి సమస్య పరిష్కరం కాలేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఖాజాహమీదొద్దీన్, జిల్లా అధ్యక్షులు అయూబ్, రాష్ట్ర కమిటి సభ్యులు జి.వెంకన్న, మనోజ్, మహేష్, నియోజకవర్గ అధ్యక్షకార్యదర్శులు మంద సైదులు, జయరాజు, నామిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఖాజా నాజిమోద్దీన్, పగిడి రామకృష్ణ, నాగరాజు, అరుణ్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్న పత్రాల లికేజీలో కెసిఆర్



# కుటుంబం హస్తం: బంటు

*మిర్యాలగూడ అర్బన్, మార్చి 18 ప్రభాతవార్త*

టిఎస్‌పిఎస్‌సి ప్రశ్న పత్రాల లికేజ్‌లో కెసిఆర్ కుటుంబం హస్తం ఉందని తెలుగుదేశం జాతీయ పార్టీ క్రమశిక్షణ సభ్యులు, పార్లమెంట్ పరిశీలకులు బంటు వెంకటేశ్వర్లు అరోపించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఏఈఈ పోస్టుల లికేజ్ కేసును సిబిఐకి అప్పగించిన ప్రభుత్వం సంస్థ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని తొలగించాలన్నారు. 2016లో జరిగిన లికేజ్‌లో కవిత హస్తం ఉందని, ప్రస్తుతం పేపర్ లికేజ్‌లో సూత్రదారులుగా చూపెడుతున్న ప్రవీణ్, రాజశేఖర్‌రెడ్డి, రేణుకలు బినామీలు మాత్రమేనని, అసలు సూత్రదారులు బయటకు రాకుండా వీరిని బలి పశువులుగా చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 30లక్షల మంది నిరుద్యోగుల సమస్య వదిలి మద్యం కేసు నుంచి కవితను కాపాడేందుకు మంత్రులు డిల్లీకి ప్రదక్షిణలు చేయడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, నాయకులు నసీరొద్దీన్‌బాబా, చిలకల వెంకన్న, గంధం శ్రీనివాస్, కాశయ్య, నగేష్, రమేష్, లింగ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేత

*కేతేపల్లి, మార్చి 18, ప్రభాతవార్త :*

ఇనుపాముల గ్రామానికి సంబంధించిన సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశానుసారం వచ్చిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సూర్య నగర్ కాలనీకి చెందిన పుట్ట చంద్రయ్య రూ. 45వేలు మరియు పెండెం రఘు రూ. 25వేలు వచ్చిన చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సురేష్ స్వర్ణలత, సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి మరియు శివాలయ చైర్మన్ కానుగు యాదగిరి గౌడ్, ఉపసర్పంచ్ చిత్తలూరి గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు పాశం ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



## మిషన్ కాకతీయతో చందుపట్ల రూపురేకలు మారాయి

**నకిరేకల్, మార్చి 18, ప్రభాతవార్త :**

చందుపట్లలో బిఆర్ఎస్ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ టి న్యూస్‌తో మిషన్ కాకతీయలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్, బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు బంగారు తెలంగాణ నిర్మాత, రైతు బాందవుడు చంద్రశేఖర్‌రావు ఆశీర్వాదంతో రూ. 2కోట్ల నిధులతో చందుపట్ల రాసముద్రం చెరువును అభివృద్ధి చేసి వందల ఎకరాల భూములు సస్యశ్యామలం చేసి, గ్రామ పరిధిలో గల 500 మత్స్యకార కుటుంబాలలో ప్రభుత్వం తరపున చేపల పంపిణీ చేసి జీవనోపాధి కల్పించడం జరిగింది. చెరువు కింద గొలుసు కట్టు చెరువుల అభివృద్ధితో గ్రామంలో చెరవులన్నీ ఎండాకాలంలో కూడా అలుగుపోస్తూ గ్రామంలో బీట్లు పడ్డ నేలలన్ని పంటలతో కలకలలాడుతున్న వైనాన్ని వివరించడం జరిగింది. ఈ సందర్భంగా 5 సంవత్సరాల తర్వాత కూడా చెరువులు నిండుకుండలా మార్చిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో చందుపట్ల ఎంపిటిసి ఇమడపాక లక్ష్మి వెంకన్న, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వనం చంద్రరావు, దలితబంధు నకిరేకల్ నాయకులు జిల్లా జానయ్య, నాయకులు దోసపాటి వెంకట్ నారాయణ, మాచర్ల సుదర్శన్, అయినాల శ్రీను, మత్స్యకార నాయకులు వెంకటయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాసిన పరీక్షలు రద్దుతో నిరుద్యోగుల జీవితాల్ని ప్రశ్నార్థకం చేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వం

**నకిరేకల్, మార్చి 18, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో మొదటి నుంచి ఉద్యోగాల భర్తీలో పారదర్శకత లోపించింది 2015లో భర్తీ చేసిన సింగరేణి ఉద్యోగాల నుంచి మొన్న నిర్వహించిన ఏఈ పరీక్షలు వరకు ఏదో వివాదం చోటు చేసుకుంటూనే ఉంది. తాజాగా ఏకంగా టిఎస్‌పిఎస్‌సిలో పని చేసే ఉద్యోగే పేపర్ లీకేజిలకు పాల్పడటం అంటే రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగులపై ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు దీంతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు టిఎస్‌పిఎస్‌సి పరీక్షలు అన్ని పారదర్శకంగా జరిగాయో లేదో తెలియక టెన్షన్ పడుతున్నారు. అసలు ఈ ఉద్యోగాల భర్తీ కొనసాగుతుందా? అని కూడా ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో నిరుద్యోగులు కోచింగ్‌లు తీసుకుంటూ ఇన్నాళ్ళు నగరాల్లో పరడిన బాధలను గుర్తుచేసుకొని కంటనీరు పెడుతున్నారు. పేపర్ లీకేజి పై కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. జనార్ధన్‌రెడ్డి చైర్మన్ అయిన తర్వాత తెలంగాణ పబ్లిక్ కమీషన్ అవకతవకలకు పాల్పడి తన విధి నిర్వహణకు దూరమైంది. పరీక్ష పేపర్ లీక్ అయి లక్షల మంది నిరుద్యోగులు ఆందోళన చెందుతుంటే వారికి భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి కేసిఆర్ ఎక్కడ ఉన్నారు. లిక్కర్‌స్కామ్‌లో ఇరుకున్న బిడ్డను కాపాడే పనిలో బిజీగా ఉన్నట్టుంది. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ వెంటనే తన దవికి రాజీనామా చేయాలి. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ రాజీనామా చేయకుంటే గవర్నర్ ఆర్టికల్ 371 అధికారాన్ని వినియోగించుకొని చైర్మన్‌ను భర్తరఫ్ చేయాలి. దీనికి బాధ్యత వహిస్తూ మంత్రి కేటిఆర్ రాజీనామాచేయాలి. లీకేజి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి. సీట్ విచారణ పై మాకు నమ్మకం లేదు. సిబిఐ ఎంక్వేరి లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ చేపించాలి. బిశ్వాల్ కమిటి రాష్ట్రంలో 1,91,000 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అని ప్రకటించింది కానీ ప్రభుత్వం తూతూ మంత్రంగా నోటిపికేషన్లు ఇస్తూ ఇలాంటి గందరగోళం గురిచేస్తూ కోర్టులలో కేసులు వేపిస్తూ నిరుద్యోగులను గోస పెట్టియ్యటం తగదు. ఉద్యోగాల భర్తీని పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన వారికి అన్యాయం జరగకుండా చూడాలని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పొడిగింపు

**మోత్కూరు ప్రభాతవార్త:**

సాంఘిక, గిరిజన, బీసీ, సాధారణ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో 5వ తరగతిలో ప్రవేశానికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణకు విధించిన గడువును మార్చి 20వ తేదీ వరకు పొడిగించారు. ఈ మేరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల(బాలుర), మోత్కూర్ ప్రిన్సిపాల్ ఎస్.వెంకటస్వామి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందు అర్హులు. ఓసీ, బీసీ విద్యార్థులైతే 9 ఏండ్లు నిండి, 11 ఏండ్లు వయస్సు దాటని వారు, ఎస్సీ, ఎస్టీలైతే 13 ఏండ్లు దాటకూడదు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలైతే 1.50లక్షలు, పట్టణాలైతే రూ.2లక్షలు మించని విద్యార్థులు ప్రవేశాలకు అర్హులుని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆన్లైన్ వెబ్‌సైట్‌ను సందర్శించిచాలని సూచించారు. ఇదిలా ఉండగా ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తెలంగాణ వ్యాప్తంగా నిర్దేశించిన కేంద్రాల్లో నిర్వహించనున్నారు.

## విద్యార్థులకు మంచి విద్యను అందించాలి



**నార్కట్‌పల్లి, మార్చి 18 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలని నార్కట్‌పల్లి ఎంపిటిసి దుబ్బాక పావని శ్రీధర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సత్రంబడిలో నిర్వహించిన విద్యార్థ్ధల తల్లిదండ్రుల సమావేశంలో వారు పాల్గొని మట్లాడారు. ఈ సందర్భంగా విద్యావాలంటీరుకు జీతాల కొరత ఉందని తెలుసుకుని సత్వరమే తనవంతుగా రూ.5000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వాలంటీరుకు ఆర్థిక సహాయాన్ని అందజేసినందుకు పాఠశాల యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి "చేయూత"



**నార్కట్‌పల్లి, మార్చి 18 ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామానికి చెందిన ఎల్లయ్య ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందగా శనివారం చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్ వారి నివాసానికి వెళ్ళి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, సర్పంచ్ యానాల మాధవి అశోక్ రెడ్డి, మండల పార్టీ యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్, జెనిగె కార్తిక్, బొబ్బలి దేవేందర్, మరియు స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్థంభ ప్రతిష్ఠ

### ప్రత్యేక పూజలలో పాల్గొన్న వేముల, నేతలు



నార్కట్‌పల్లి, మార్చి 18 ప్రభాతవార్త

మండలంలోని నైబాయి గ్రామంలో శ్రీ ప్రస్నాంజనేయ స్వామి ధ్వజస్థంభ ప్రతిష్ఠ, గణపతి నవగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాలు అర్చకులు గుండెపూడి జానకి రామశర్మ, ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యులు మరియు అర్చక బృందం ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి. గ్రామస్థులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజాకార్యక్రమాలలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజార్చనలు నిర్వహించారు. నకిరేకల్ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం, మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో సహాయార్చకులు ఉత్తరపల్లి మణికంఠచార్యులు, గుండెపూడి కార్తిక్ శర్మ, యాజ్ఞీకులు సంతోష్ శర్మ, సుబ్రహ్మణ్య శర్మలు యజ్ఞాలు నిర్వహించారు. కార్యక్రమాలలో అన్నదాత పాశం గోపాల్ రెడ్డి హేమలత, సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి, సోమ యుగేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, జానర్ధన్ రెడ్డి, పెద్దింటి నర్సిరెడ్డి, అనిల్ రెడ్డి, లింగారెడ్డి, గ్రామస్థులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు ధైర్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చు

### ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు



**నకిరేకల్, మార్చి 18 ప్రభాతవార్త**

సమాజంలో మహిళలు ధైర్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చని నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు అన్నారు. నకిరేకల్‌లోని గీతా మందిరంలో శనివారం ఎంపీపీ శ్రీదేవి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఏ మాత్రం వెనకంజ వేయకుండా మగవారితో సమానంగా అన్ని రంగాలలో రాణించేందుకు ముందుకు రావాలన్నారు. సమాజంలో మహిళల పట్ల కొందరు చిన్నచూపు చూస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని సాహసంతో ముందుకు వెళ్లినప్పుడే సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. డాక్టర్ రాపోలు మంజుల. విశ్రాంతి ఉపాధ్యాయురాలు పూజార్ల ఉత్తర మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని, మగవారికి దీటుగా మహిళలు ఎదురు తిరిగినప్పుడే అలసివేతకు గురికాకుండా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గా దగోని శ్రీలత,సామ మల్లమ్మ, సర్పంచ్ మలిశెట్టి స్వప్న, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు ,మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి సుమారు 300 మందికి చీరలు పంపిణీ చేసి ఘనంగా సన్మానించారు.

## ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

**దేవరకొండ,18మార్చి,ప్రభాతవార్త:**

తెలంగాణలో ప్రతి గడపకు కెసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన దేవరకొండ,చందంపేట, నేరేడుగొమ్ము , కొండమల్లేపల్లి మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. క్షేత్ర స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను సమన్వయం చేయడం కోసమే ఆత్మీయ సమ్మేళనం అని, కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపడపకు వివరించాలని అన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, మత్యాల సర్వయ్య, లోకసాని తిరపతయ్య, జెడ్‌పిటిసిలు మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, కేతావత్ బాలు నాయక్, పిఏసిఎస్ చైర్మన్‌లు పల్లా ప్రవీణ్‌రెడ్డి, ముక్కమల బాలయ్య, వైస్ ఎంపిపి చింతపల్లి సుబాష్, రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డిబోయపల్లి శ్రీనివాస్‌గౌడ్,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, దొందేటి మల్లారెడ్డి, పసునూరి యుగేందర్‌రెడ్డి, నేనావత్ రాంబాబు నాయక్ , బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలలో రేగట్టె

**నార్కట్‌పల్లి, మార్చి 18 ప్రభాతవార్త**



మండలంలోని ఎడవెల్లి గ్రామపంచాయితీ ఆవాస గ్రామం నైబాయిలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించిన గణపతి , నవగ్రహ విగ్రహాల,ధ్వస్థంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు జిల్లా గ్రంధాలయాల సంస్థల చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి. అర్చకులు వేదాశీర్వచనాలు చేయగా,గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ బుచ్చి రెడ్డిలు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, లారీ అసోసియేషన్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, పాశం సత్తి రెడ్డి,పాశం గోపాల్ రెడ్డి, ఎర్ర వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సోమ మధుసుధన్ రెడ్డి, జక్కలి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:
దత్తపీఠం పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి శనివారం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామివారిని దర్శించుకున్నారు. గర్భాలయంలో స్వయంభువు లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయానికి చేరుకోగానే దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆలయ అధికారులు గణపతి సచ్చిదానంద స్వామికి ఆహ్వానం పలికారు. ఆలయం వద్ద అర్చకులు, అధికారులతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం యాదాద్రి ఆలయ నిర్మాణం, పరిసరాలను శ్రీ సచ్చిదానంద స్వామి



పరిశీలించారు. ఈవో గీత, ఇతర ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు నల్లంతిగల్ లక్ష్మీ నరసింహాచార్యులు వెంట ఉన్నారు.

# ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తన

యాదగిరిగుట్ట/రాజాపేట ప్రభాతవార్త:
ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని శనివారం రాజాపేట, యాదగిరిగుట్ట మండల కేంద్రాలలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదగిరిగుట్టలో కొండపైన ఇరువీధిలో కూడా ఈ కార్యక్రమాన్ని జరిపారు. మర్కుడు శ్రీ భావానందస్వామి వారి ఆశీస్సులతో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి. శంకర శర్మ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో సురేష్, ఇతర భక్తులు పాల్గొన్నారు. కాలినడకన కొండపైకి సంకీర్తన చేసుకుంటూ వెళ్లారు. వైకుంఠ ద్వారం వద్ద కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. రాజాపేటలో నంగునూరు రాజు ఆధ్వర్యంలో నగర సంకీర్తన జరిగింది. హరే రామ నామ జప యజ్ఞంతో గ్రామంలో ప్రధాన వీధులలో నామస్మరణ చేశారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, మేడిశెట్టి సత్యనారాయణ, బుడుమ సత్యనారాయణ, డాక్టర్ జోగ



జ్ఞానేందర్, బెజుగం నాగభూషణం, బిర్రు శ్రీనివాస్, బెజుగం చంద్రశేఖర్, బెజుగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, పెద్ది సంతోష్‌కుమార్, సోమసాని చంద్రం, రమేష్, స్వప్న, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని వినతి

రాజాపేట ప్రభాతవార్త:
ప్రభుత్వం అందించిన నివేదన స్థలాలలో ఇంటినిర్మాణం చేపట్టి ఆదుకోవాలని రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన దళితులు శనివారం తహసిల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలో కాల్వపల్లి గ్రామం హరిజన ఎస్సీ నిరుపేద కుటుంబాలకు 1999 సంవత్సరంలో సుమారు 50 మందికి హరిజన బలహీన వర్గాల వారందరికీ ఇంటి నివేశ స్థలాలు అప్పటి ప్రభుత్వం రెవెన్యూ అధికారులు పట్టాలు పంపిణీ చేయగా ప్లాట్లు నిర్ణయించి లబ్దిదారుల పంపిణీ చేశారని, అందరి వద్ద పట్టా ధృవీకరణ పత్రాలు కలిగే ఉన్నాయని, ఆ భూమి విస్తీర్ణం ఎకరం 4-30 గుంటలు ఉంటదని, ఈ నిరుపేదలకు, స్థలాలు చూపించి కొత్త ఇండ్లు మంజూరు చేయాలన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండం కార్యదర్శి చిగుళ్ల



లింగం, అసిస్టెంట్ సెక్రటరీ ఇంజ హేమలత, అండాలు వసంత, మనము సుగుణ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణకు మెగా టెక్స్‌టైల్ పార్కు ప్రకటించడం హర్షనీయం

### -భాజపా జిల్లా కార్యదర్శి కర్ర సాంబశివరెడ్డి

గోవిందరావుపేట ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రానికి మెగా టెక్స్ టైల్ పార్కు మంజూరు చేయడం హర్షనీయమని తెలంగాణ చేనేత కార్మికుల పక్షాన ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవదాలు తెలుపుతున్నట్లు భాజపా జిల్లా కార్యదర్శి కర్ర సాంబశివరెడ్డి అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికులకు అండగ నిలవాలని, కేంద్ర ప్రభుత్వం సూరత్, భీమండి, అహ్మదాబాద్ వలసలు పోకుండా ఉండేందుకు సొంత రాష్ట్రంలోనే పని చేసుకునే విధంగా పని కల్పించడానికి మెగా టెక్స్ టైల్ పార్క్‌ను మంజూరు చేసినట్లు అయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలుస్తుందని ఆయన అన్నారు.

## మూడవ రోజుకు చేరిన విఓఎల దీక్షలు

కట్టంగూర్, మార్చి 18 ప్రభాతవార్త
దీర్ఘకాలికంగా పెండింగ్‌లోవున్న తమ సమస్యలను పరిష్కరించాలని



డిమాండ్ చేస్తూ మండలంలోని ఐకెపి విఓలు గత మూడు రోజులుగా ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు విఓలు మాట్లాడుతూ తమకు కనీస వేతనం ప్రకటించాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, ఎంపిడిఓ పోరెండ్ల సునీతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య మాట్లాడుతూ విఓల సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివోఎల సంఘం మండలశాఖ అధ్యక్షురాలు బండ నాగమణి, ఉపాధ్యక్షురాలు పొడిచేటి సులోచన, కార్యదర్శి గద్దపాటి నగేష్, కోశాధికారి కంచర్ల సుజాత, సంయుక్త కార్యదర్శి కదారి జ్యోతి పాల్గొన్నారు.

## యాదాద్రిలో శ్రీ స్వామివారికి లక్ష పుష్పార్చన

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి శనివారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని లక్ష పుష్పార్చన గావించారు. ప్రధాన ఆలయంలోఁని ముఖ మండపంలో స్వామి అమ్మవార్లకు అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలు గావిస్తూ వివిధ రకాల పుష్పాలతో అర్చన గావించారు.

## మూడవ రోజుకు చేరిన విఓఎల దీక్షలు

కట్టంగూర్, మార్చి 18 ప్రభాతవార్త
దీర్ఘకాలికంగా పెండింగ్‌లోవున్న తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ఐకెపి విఓలు గత మూడు రోజులుగా ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు విఓలు మాట్లాడుతూ తమకు కనీస వేతనం ప్రకటించాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, ఎంపిడిఓ పోరెండ్ల సునీతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య మాట్లాడుతూ విఓల సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివోఎల సంఘం మండలశాఖ అధ్యక్షురాలు బండ నాగమణి, ఉపాధ్యక్షురాలు పొడిచేటి సులోచన, కార్యదర్శి గద్దపాటి నగేష్, కోశాధికారి కంచర్ల సుజాత, సంయుక్త కార్యదర్శి కదారి జ్యోతి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం : బాలునాయక్

డిండి, మార్చి 18 ప్రభాతవార్త
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేద రైతుకు రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే సాధ్యమవుతుందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. శనివారం రోజున డిండి మండలంలోని గోనబోయినపల్లి,దేవత్‌పల్లితండా హాత్సే హాత్ జోడోయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా బాలునాయక్ ఇంటింటికి తిరుగుతూ ప్రజల కష్టాలను తెలుసుకుంటూ ఎవరి చేతిలో పెడితే తెలంగాణ అభివృద్ధి చెందుతుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు లేని ప్రతి పేదవాడికి కట్టుకునేందుకు రూపాయలు 5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5లక్షల వరకు వైద్య ఖర్చులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రభుత్వమే భరిస్తుందని హామీఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, పిసిసి మాజీ అధికారప్రతినిధి ఎంఏ సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ



మండల కార్యనిర్వాహక అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, డిండి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాణిక్యమ్మ, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడవత్ లక్పతినాయక్, ప్రతాప్ నగర్ సర్పంచి జరుపుల లక్ష్మీతిరుపతనాయక్,పుల్లయ్య, రామ్‌సింగ్, పాపానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో కాంగ్రెస్ పార్టీ నుండి చేరిక

*తిరుమలగిరి 18 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామ సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహనరావుతో పాటు ఆ గ్రామ శాఖ అధ్యక్షులు రామారావు, మాజీ ఎంపిటిసి రామాంజనేయులుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ వారిని పార్టీలోకి సాదరంగా కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల పక్షాన ఉంటూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. దేశం మొత్తం బిఆర్ఎస్ వైపు చూస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుబంధు, రైతు భీమా, వృద్ధాప్య పింఛన్, కెసిఆర్ కిట్, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. నేడు రాష్ట్రంలో కాక దేశంలో కూడా ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తారన్నారు. తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గానికి కాళేశ్వరం జలాలు అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. త్వరలో దేవాదుల ద్వారా తొండ, తాటిపాముల, నందాపురం గ్రామాలకు కూడా అందుతాయన్నారు. నియోజకవర్గానికి ఉన్న దాని కన్నా ఎక్కువ అభివృద్ధి



చెందాలంటే అందరి సహకారం కావాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు కలిసి వచ్చి కెసిఆర్ పక్షాన నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ గుజ్జ దీపిక యుగేందర్‌రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, కందుకూరి లక్ష్మయ్య, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హాలియా రామాలయ నూతన అధ్యక్షులుగా మోహన్‌రావు

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 18:*

హాలియాలోని శ్రీ సీతారామచంద్రస్వామి అలయ అధ్యక్షులుగా మేడేపల్లి మోహన్‌రావును ఏకగ్రీవగా ఎన్నుకున్నారు. శనివారం హాలియా రామాలయంలో గ్రామ పెద్దలు, భక్తులు సమావేశమై నూతన కార్యవర్గ నియాకంపై చర్చించారు. గత మూడు సంవత్సరాలుగా మలిగిరెడ్డి లింగారెడ్డి అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా మేడేపల్లి మోహన్‌రావులుకొనసాగారు. అందరి సభుయల ఏకాభిప్రాయం మేరకు నూతన అధ్యక్షులుగా మోహన్‌రావును, ప్రధాన కార్యదర్శిగా వర్కాల సుధాకర్‌రెడ్డి, కోశాధికారిగా రేపాల వెంకన్న, గౌరవ అధ్యక్షులుగా కాకునూరి నారాయణగౌడ్, మలిగిరెడ్డి లింగారెడ్డిలను ఎన్నుకున్నారు. మొత్తం 41 మందితో ఉత్సాహంగా పని చేసి దేవాలయ అభివృద్ధికి కృషి చేసే వారిని కమీటలోకి తీసుకోవాలని నిర్ణయించారు. అనంతరం పూజారులు రమణాచార్యులు, వెంకటాచార్యులు, నూతనంగా ఎన్నికైన వారిని అశీర్వచనం చేయగా, పలువురు వారిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు మేడేపల్లి మోహన్‌రావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా దేవాలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నానని, దేవాలయ నిత్య పూజ కైక్యరాలు, శ్రీరామనవమి ఉత్సవాల నిర్వహాణకు నిధి ఏర్పాటు చేసుకోవాలని దీనికి పురప్రముఖులంతా సహాకరించి దేవాలయ అభివృద్ధికి దోహపదపడాలన్నారు. నాపై విశ్వాసం



ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న పెద్దలు, భక్తులు , పురప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, జిల్లా మిల్లర్స్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, వెంపటి శంకరయ్య, కుందూరు వెంకట్‌రెడ్డి, మిట్టపల్లి వాసులు, తేలపోలు శేఖర్, వర్ర వెంకట్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, ప్రసాద్‌నాయక్, పిల్లి అంజనేయులు, లాయర్ శేఖర్, కూకట్ల రాము, మంచుకొండ శ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌రెడ్డి సక్రునాయక్, మందా నరేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, వీరమళ్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కార్పోరేట్ వైద్యం అందించాలి

*కోదాడ రూరల్, మార్చి 18 ప్రభాతవార్త*



అందని ద్రాక్షగా ఉన్న కార్పోరేట్ వైద్య సేవలు పేదలకు సైతం అందించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని హుజూర్‌నగర్ బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన అరుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ స ందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు అధికంగా ఉన్న కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో పేద, మధ్య తరగతి వర్గాలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం శుభసూచికమన్నారు. ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించి అరుణ హాస్పిటల్ యాజమాన్యం మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు కొండ రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగోని వెంకటనారాయణగౌడ్, ఎంపిపి కవితారెడ్డి, నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, చందు నాగేశ్వరరావు, కెఎల్ఎన్ ప్రసాద్, కారింగుల అంజి, కందుల చంద్రశేఖర్, బెజవాడ శ్రావణ్, మేదర లలిత, అలవాల అపర్ణ వెంకట్, ఖదీర్, వంటిపులి శ్రీనివాస్, సంపెట ఉపేందర్, గంధం పాండు తదితరులు పాల్గొన్నారు.

# జన ఆరోగ్య సమితి నెలవారీ సమీక్షా సమావేశం

*అనంతగిరి, మార్చి 18 ప్రభాతవార్త*




మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జన ఆరోగ్య సమితి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందిస్తు_న్న సేవల గురించి కమిటీ సమావేశంలో వివరించారు. ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని ఆరోగ్య సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని. వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు మరింత ఆరోగ్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని క్షయ వా ్యధిగ్రస్తు_లకు న్యూట్రిషన్ కిట్‌లను అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు అల్పాహారం, పండ్లు అందజేస్తామని ఎంపిపి, సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీడీవో విజయ, ప్రధానోపాధ్యాయురాలు రామతులసి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంగ, పిహెచ్ఎన్ కృష్ణవేణి. ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*తిరుమలగిరి 18 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలీటీలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, కలెక్టర్, డిఈఓ, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, జడ్పి చైర్మెన్ వివిధ హోదాలలో ఒకరోజు నిర్వర్తించారు. భారీ ర్యాలీతో పాఠశాలకు వెళ్లారు. మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. విద్యార్థులు తమ తమ పాత్రలను అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బత్తిని నగేష్, ఉపాధ్యాయులు నరేష్, పాష, సతీష్, సలీం, యాదగిరి, పీటర్, ఉపేంద్ర,కళ్యాణి, ఉష, వినోద, సరస్వతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# స్వరక్ష డే కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 18:*



ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల పరిధిలోని జెడ్‌పీహెచ్ఎస్ హాలియా, కొత్తపల్లి 1,2, అంగన్‌వాడీ పరిధిలోని జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం స్వరక్షా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం ప్రతి పాఠశాల, కళాశాల్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, పిల్లల, మహిల అక్రమ రవాణాన్ని అరికట్టాలనే ఉద్దేశంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిని అరికట్టఏందుకు తెలంగాణ ప్రభుత్వం మొదటి స్థానంలో ఉందని, సైబర్ నేరాలను, అరికట్టేందుకు షీ టీం, 1098, 100 లాంటి ఉచిత సర్వీసులు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఎలాంటి అపాధ సమయంలోనైనా ఈయొక్క హెల్‌ప్ప లైన్ నెంబర్లను ప్రతి అడబిడ్డ వినియోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సీడీపీవో గంధం పద్మావతి, 6వ వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణి, సూపర్‌వైజర్ రమాదేవి, గ్రామ ఉపసర్పంచ్ రామాంజిరెడ్డి, పాఠశాల హెచ్ఎం ఝాన్సీ, టీచర్‌స శారద, సూర్యకాంతం, విజయలక్ష్మి, మాధవి, సునీత, జ్యోతి, వెంకటేశ్వరుల, వజ్రమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# హోమియోపతితో సంపూర్ణ ఆరోగ్యం



*కోదాడ టౌన్, మార్చి 18 ప్రభాతవార్త*

హోమియోపతి వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఇవిరెడ్డి విద్యా సంస్థల చైర్మన్ ఎస్ఎస్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల సంపూర్ణ హోమియో వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. హోమియో వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులు శాశ్వతంగా తగ్గిపోతాయన్నారు. ఈ సందర్భంగా 100 మంది రోగులకు ఉచిత చికిత్సను అందించి రూ. 30 వేలు విలువ చేసే మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. సంయుక్తరాణి, డాక్టర్ లావణ్య, డాక్టర్ వాసవి, శిబిరం నిర్వాహకులు రామకృష్ణ, అనిత దంపతులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాయపూడి వెంకటనారాయణ, డాక్టర్ సుధీర్, కోదాడ రచయితల సంఘం అధ్యక్షుడు పుప్పాల కృష్ణమూర్తి, రచయితలు రాజా, అధ్యాపకులు ఎస్. రమేష్, భువనేశ్వరి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత



గ్రామశాఖ అధ్యక్షులు సతీష్, నాయకులు నిరంజన్, మల్లెల పిచ్చయ్య, పిఎసిఎస్ ఛైర్మన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ రూరల్, మార్చి 18 ప్రభాతవార్త**

గంగాభవాని మాత, లింగమంతుల స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ కలగాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మండలంలోని గంగాభవాని మాత, లింగమంతుల స్వామి దేవాలయ నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో జరిగే జాతరలను పట్టించుకున్న నాధుడే లేరన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాంతాలు, వర్గాల వారీగా జరిగే జాతరలకు ప్రభుత్వ ప్రాధాన్యత లభించిందన్నారు. మతాలకతీతంగా ప్రభుత్వమే కార్యక్రమాలు నిర్వహించడమనేది తెలంగాణలో మినహా మరెక్కడా లేదన్నారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింత కవిత రాధారెడ్డి, నాయకులు వెంపటి మధుసూదన్, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, బెజవాడ శ్రవణ్, మల్లెల పుల్లయ్య, చిర్ర ముత్తయ్య,

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక

**కోదాడ టౌన్, మార్చి 18 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని బాలాజినగర్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరి ్మంచిన 560 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక పెరిక హాస్టల్‌లో లాటరీ పద్దతిలో లబ్దిదారుల ఎంపిక ప్ర క్రియ నిర్వహిస్తున్నందున డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కొరకు ధరఖాస్తులు చేసుకున్న వారంతా హాజరు కావాలని కోరారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన

**అనంతగిరి, మార్చి 18 ప్రభాతవార్త**



మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మంజూరైన రూ. 10 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రా రజిత, పంచాయితీ కార్యదర్శి మౌలానా, మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ ఛైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, కొల్లు సుబ్బారావు, బుర్రా చినవెంకన్న, గుండ్లపల్లి వెంకన్న, మేళ్లచెరువు గురవయ్య, నాగమలే ్లశ్వరరావు, నాగేంద్ర, గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పట్ల సమాజంలో మార్పు రావాలి:ఐసిడిఎస్ సరళ

**పెద్దఅడిశర్లపల్లి,మార్చి18,ప్రభాతవార్త:**



ఆడ పిల్లల పట్ల సమాజంలో మార్పు రావాల్సిన అవసరం ఉందని ఐసిడిఎస్ కొండమల్లేపల్లి ప్రాజెక్టు అధికారి సరళ అన్నారు.శనివారం నాడు స్వరక్షా దినం ప్రచారంలో భాగంగా మండలంలోని అజ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు బాలిక సంరక్షణ చర్యలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ కొరకు ఉన్న చట్టాలు,హక్కులపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు.యువకులతో పాటు బాలికలు అన్నిరంగాల్లో పోటీ పడాలన్నారు.చిన్నతనంలో పెళ్లిళ్ల చేయడం వల్ల అనార్థాలు కలుగుతాయని,యుక్త వయస్సు వచ్చిన తరువాతే బాలికలకు పెళ్లిళ్ల చేయాలన్నారు.బాలికలు చదువులో ఎల్లప్పుడు ముందుండాలని సూచించారు. అమ్మాయిలు,అబ్బాయిల కంటే దేనిలో తక్కువ కాదని ఇద్దరు సమానం అని వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు,ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ తారకమ్మ,ఉపాధ్యాయులు విజయలక్ష్మి,రాజేశ్వరి,విజయ,అనురాధ తదితరులు పాల్గొన్నారు.


## వర్ధంతి సభను విజయవంతం చేయాలి

**నడిగూడెం, మార్చి 18 ప్రభాతవార్త**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు మల్లు స్వరాజ్యం ప్రధమ వర్ధంతిని ఈ నెల 19న ఘనంగా నిర్వహించాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొ ండ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు శనివారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించి సభను విజయవ ంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించామన్నారు. ప్రజా ఉద ్యమాల్లో మహిళల సమస్యల పరిష్కారానికై స్వరాజ్యం రాజీలేని పోరాటాలు చేసిందన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రధమ వర్ధంతి సభకు సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యులు రాఘవులు, రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి, పలువురు రాష్ట్ర, జిల్లా సీపీఎం నాయకులు హాజరవుతున్నందున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పుట్టిన రోజు సందర్బంగా అన్నదానం

**మునగాల, మార్చి 18 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాధ మానసిక వికలాంగ కేంద్రంలో మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన పోలంపల్లి పాపారావు, రోహిణి దంపతుల కుమారుడు జైవిష్ పుట్టిన రోజు సందర్బంగా శనివారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా పోలంపల్లి దాత పోలంపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా మనవడు జైవిష్ పుట్టిన రోజు సందర్బంగా ఆశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, బిసి విద్యార్థి సంఘం నాయకులు అలవాల నరేష్, పోలంపల్లి ఉపేందర్, దొంతగాని నాగరాజు, కురాట్ల ఉపేందర్, సురగాని పరశురాం, బడేటి సాయికుమార్, కేసగాని రమేష్, పోలంపల్లి కృష్ణ, పోలంపల్లి సతీష్, దొంతగాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులకు న్యాయం చేయాలి

**నడిగూడెం, మార్చి 18 ప్రభాతవార్త**

టిఎస్‌పిఎస్‌సి పేపర్ల లీకేజితో ఎంతో మంది అభ్యర్థులు నష్టపోయినందున వారికి న్యాయం చేయాలని మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పేపర్ల లీకేజి జరిగిందని విమర్శించారు. అందుకు హాబాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న లక్షలాది మంది అభ్యర్థుల ఆశలు నీరుగారాయన్నారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి భవిష్యత్‌లో సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

## విఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

**శాలిగౌరారం, మార్చి 18 ప్రభాతవార్త**



తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని శాలిగౌరారం మండల వివోఎలు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సమాఖ్య కార్యాలయం ముందు విఓఎలు తమ డిమాండ్ల సాధన కోసం ధర్నా చేశారు. తమకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, సాధారణ భీమా, ఆరోగ్య భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడి కార్డులతో పాటు యూనిఫామ్ ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామ సంఘానికి పక్కా భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో వివోఏ సంఘం అధ్యక్షుడు ఎర్ర రాజు, కార్యదర్శి తీరుపారి సైదమ్మ, ఉపాధ్యక్షురాలు ఆకవరం గీతారాణి, కోశాధికారి కల్లూరి రేణుక, సహాయ కార్యదర్శి మారుమోజు పద్మ, సభ్యులు వరలక్ష్మి, మమత, నర్మద, శ్రీకన్య, సుజాత, స్వరాజ్యం, పార్వతి, అంజమ్మ, నాగేశ్వరి, విజయ, నాగరాజు, శంకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

**నడిగూడెం, మార్చి 18 ప్రభాతవార్త**



పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి అన్నారు. మండలంలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మన ఊరు – మన బడి పనులు పాఠశాలలో ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభ ం నాటికి సౌకర్యాలన్ని కలుగుతాయన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు తల్లిదండ్రులు సహకరించాలన్నారు. పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురుగు నీరు

**నడిగూడెం, మార్చి 18 ప్రభాతవార్త**



మండలంలోని బృందావనపురం గ్రామంలో ప్రధాన రహదారిపై మురుగు నీరు ప్రవహిస్తుండడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. రోడ్డు పక్కన ఉన్న మురుగు కాలువలో నీరు రోడ్డుపైకి వస్తుంది. నీరు నిల్వ ఉండి రోడ్డుపైకి రావడంతో దుర్వాసన వస్తుంది. దోమలు ముసురుతున్నాయి. ఈ క్రమంలో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని మండల టిడిపి నాయకులు దొంతగాని శ్రీనివాస్ అన్నారు. దోమల కారణంగా జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్నందున మురుగు నీరు ప్రవహించకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ౖఉపాది హామి పథకంలోని క్షేత్ర సహయకులకు సీమ్ కార్డులు పంపిణీ



పెద్దఅడిశర్లపల్లి,మార్చి18,ప్రభాతవార్త: మహాత్మగాంధి జాతీయ ఉపాధిహామి పథకంలో పని చేస్తున్న క్షేత్ర సహయకులకు (ఫీల్డ్ అసిస్టెంట్లు) శనివారం నాడు స్ధానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలో నూతన సీమ్ కార్డ్లలను ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,ఎంపిడివో మోహన్‌రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న క్షేత్ర సహాకులు ప్రజలకు అందుబాటులో ఉ ంటు ఉపాధి హామి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసువెళ్లాలి అన్నారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటు వంటి అన్ని సంక్షేమా పథకాలు పేద ప్రజలకు అ ందే విధంగా గ్రామాలలో ఉన్నట్టు వంటి క్షేత్ర సహాకులు చూసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఎంపిడివో మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని 31 గ్రామ పంచాయతిలో ఉపాధిహామి పనలు ప్రారంభమైనాయి,పీల్డ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు ప్రతి గ్రామంలో 200 మంది కూలీలు పనులకు వచ్చే విధంగా కూలీలకు అవగాహణ కల్పించాలని అన్నారు.నర్స రీలలో పెంచుతున్న మొక్కల ప్రతి ఒక్కరు సందర్శించి వాటి వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు.మండలంలోని కూలీందరు ఉపాధి హామి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎపివో శ్రీనివాస్,ఇంచార్చీ ఈసీ దశరథరెడ్డి,టిఏలుగిరిబాబు,రవి,కృష్ణయ్య,అలివేలుకంప్యూటర్ఆపరేటర్లుసరిత,చైన్నయ్య,ఫీల్డ్ అసిసెట్టంట్లు రవి,గో పయ్య ,జానయ్య,న క్రు,దేవయ్య,దశరథ,శ్రీను.జ్యోతి,అనిత,స్వాతి,అనిత,రామయ్య,నాగేష్ తదితరులు పాల్లొన్నారు.

## ప్రభుత్వ అసమర్ధతోనే పేపర్ లీకేజి



మర్రిగూడ, మార్చి 18 ప్రభాతవార్త ప్రభుత్వ అసమర్ధత, నిర్లక్ష్యంతోనే టిఎస్‌పిఎస్‌పి పరీక్షా పేపర్లు లీకేజి జరిగిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 లక్షల మంది నిరుద్యోగ యువత జీవితాలతో ప్రభుత్వ యంత్రాంగం చెలగాటమాడుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేకుండా సాధారణ వ్యక్తులు ఇంతటి పెద్ద ఘోరానికి పాల్పడతారా అని ప్రశ్నించారు. కేవలం ఇద్దరు వ్యక్తులు పేపర్ లీకేజి చేసిన దానికి వ్యవస్థకు సంబంధం లేదని కెటిఆర్ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. వ్యవస్థలోని లోపాలను ఆసరాగా చేసుకుని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దీనిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, నష్టపోయిన నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం ఆర్ధిక సాయం అందించాలని కోరారు. పేపర్ లీకేజిపై ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించకపోవడం దారుణమన్నారు. లిక్కర్ స్కాంలో తన కూతురు కవిత ఇర్కుపోతే మంత్రివర్గ సమావేశం పెట్టి చర్చించిన ముఖ్యమంత్రి లక్షలాది మంది యువత జీవిత సమస్య అయిన పేపర్ లీకేజిపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ దోమల వెంకన్న, నాయకులు నెట్టు శ్రీకాంత్, పగడాల లింగయ్య, పుప్పాల యాదయ్య, కొట్టాం జంగయ్య, దేవరకొండ సత్తయ్య, ముత్యాలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ఢీకొన్న బైకులు - ఒకరు మృతి



మర్రిగూడ, మార్చి 18 ప్రభాతవార్త ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన మండల కేంద్రంలో శనివానం చోటుచేసుకుంది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మండలంలోని ఎరుగండ్లపల్లి గ్రామానికి శివ, రాజులు ద్విచక్రవాహనంపై మ ర్రిగూడ నుండి ఎరుగండ్లపల్లి గ్రామానికి వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన భార్యాభర్తలు వల్లెంల ముత్తయ్య, ముత్తమ్మలు మర్రిగూడ వైపుకు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న పూరిన గుట్ట మూలమలుపు వద్ద రెండు బైకులు ఎదురెదురుగా వేగంగా



ఢీకొన్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులైన ముగ్గురిని మాల్ పీపుల్స్ ఆసుపత్రికి తరలించారు. ముత్తయ్య, శివల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం క్షతగాత్రులను హైద్రాబాద్‌కు తరలిస్తుండగా ముత్తయ్య(50) మృతి చెందాడు. ముత్తమ్మ పరిస్థితి కొంచెం మెరుగ్గా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. బైక్‌పై ఉన్న మరో వ్యక్తి రాజును అదుపులోకి తీసుకుని ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో గ్రామంలో విషాధచాయలు నెలకొన్నాయి.

## గ్రంధాలయానికి ఐఐటీ, ఎన్ఐటీ, స్టడీ మెటీరియల్స్ అందజేసిన గాదె వెంకట దశరథ



మోత్కూరు, ప్రభాతవార్త : మోత్కూరు హై స్కూల్ ఉపాధ్యాయులు గాదె వెంకటేశ్వర్లు కుమారుడు గాదె వెంకట దశరథ శనివారం మోత్కూరు శాఖ గ్రంధాలయానికి ఐఐటీ, ఎన్ఐటీ, గేట్, ఐఈఎస్ సంబంధించిన స్టడీ మెటీరియల్‌తో పాటు ఇంటర్‌మీడియట్, భౌతిక, రసాయన మరియు వేద గణిత పుస్తకాలను గ్రంధాలయ చైర్మన్ కోమటిమచ్చ గిరికి అందజేశారు. దాదాపు రూ.10వేలు విలువైన పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్స్ అందజేయడం పట్ల శాఖ గ్రంధాలయం పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ ఇంచార్జ్ చిలకమర్రి బాబుచారి, పాఠకులు హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## మండల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ డైరెక్టర్ల అవగాహన సదస్సు

నాంపల్లి, మార్చి 18 ప్రభాతవార్త మండల కేంద్రంలో మండల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మండలంలోని డైరెక్టర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా మండల కోఆర్డినేటర్ గాలెంక విజయ్‌కుమార్ డైరెక్టర్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర, రైతు షేక్ క్యాపిటల్ వాటా ధనం గురించి, రైతు మెంబర్‌షిప్ గురించి, ప్రతి డైరెక్టర్ రైతులకు అవగాహన కల్పించి వారితో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ మెంబర్‌షిప్ తీసుకునే విధంగా చైతన్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు నరసింహ, యాదయ్య, వెంకటయ్య, భాస్కర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిగుండాలి

తుంగతుర్తి, మార్చి 18, ప్రభాతవార్త:




విద్యార్థులు షీ టీమ్స్ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ డానియల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో సూర్యాపేట షీ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నేడు సమాజంలో బాలికలపై అనేక దాడులు జరుగుతున్నాయని వాటిని నిరోదించేందుకు బాలికలు చేయవేలసిన పనులతో పాటు షీ టీమ్స్ గురించి, సైబర్ నేరాలపై అవగాహన, మానవ అక్రమ రవాణా గురించి, మహిళలు, పిల్లల భద్రయ గురించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట షీ టీం ఏఎస్ఐ పాండునాయక్, ఏఎస్ఐ రామకోటి రామకోటి, షీ టీం సిబ్బంది కానిస్టేబుల్ శివరాం, గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ శ్యామలత, సిబ్బంది మురారి సైదులు, సతీష్, నరేందర్, విజయ్, కళాబృందం, ఇంచార్జి యల్లయ్య, గోపయ్య, చారి, గురులింగం, నాగార్జున, కృష్ణ తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ మన్నె రేణుక

అర్వపల్లి, మార్చి 18, ప్రభాతవార్త:



మండల పరిధిలోని రామన్నగూడెం వీకే గార్డెన్‌లో కొత్తగూడెం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ యూత్ నాయకులు మేడిపల్లి నరేందర్ నవ్య వివాహ మహోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ యాదవ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతి సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, బీఆర్ఎస్ నాయకులు లింగంపల్లి రాములు, గుండె పరమేష్, తవ్విటి మహేస్, నానబోయిన లచ్చి తదితరులు పాల్గొన్నారు.

## నేడే కొత్తగూడెంలో ఉచిత వైద్య శిబిరం

తుంగతుర్తి, మార్చి 18, ప్రభాతవార్త: మేడే మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో అంకితం చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సేనాని మాజీ శాసనసభ్యులు మల్లు స్వరాజ్యం మొదటి వర్ధంతి సందర్భంగా ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావులన ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా ఇస్కబావిగూడెం శ్రీ సీతారామ ఆంజనేయ దేవాలయ ప్రతిష్టా

మాడ్గులపల్లి, మార్చి 18 ప్రభాతవార్త: మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ ఆంజనేయ గణపతి ద్వారాపాల నవగ్రహ విమాన కలశ కీర్తి ధ్వజ స్థాపన, మహాచండియాగం, నూతన దేవాలయ ప్రతిష్ట, శ్రీరామ షడాక్షరి మన్యసూక్త మహాయాగ మహోత్సవం, శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పురోహితులు బార్వాది వేణుగోపాలశర్మ, పరాశక్త్యంబా పరమ శివానంధనాధులు, శ్రీమాతా చారిటబుల్ ట్రస్టు, మేళ్ళచెర్వు వ్యవస్థాపకులు, బ్రహ్మ వేదాంతి కొంకపాక రాదాకృష్ణమూర్తి -సీతాకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం దుయం విఘ్నేశ్వరపూజ కర్మాణ పుణ్యహావాచనం, మహాచండియాగం, రామషాడాక్షరి మాన్యసూత్రయాగం ఆరంభం, గర్తన్యాసం ధాతుబీన్యాసం బీజన్యాసం, రత్నన్యాసం పూజలు నిర్వహించారు. అనంతరం యంత్రప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట షోడశ కళ్యానాసములు నేత్రోన్మిలనం ప్రాణప్రతిష్టపన, దృష్టికుంభ, ధేను దర్శనం, మేర్తి దర్శనం కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం మహాపూర్ణాహుతి యాఘ్నేశ్వర పూజ అష్టదిక్షుబలి ప్రదానం, దంపతీపూజ, సుహాసిని పూజ, వటుకపూజ, కళశోద్వాసన, అవ బృధం ఆశీర్వచనం పండితసత్కారం, యజ్ఞప్రసావినియోగములు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జడ్పీఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, పాదూరి గోవర్ధనిశశిధర్‌రెడ్డి, వీరెపల్లి వెంకటేశ్వర్లు, బావాండ్ల పాండు, పాల్వాయి రాంరెడ్డి, తమ్మడబోయిన అర్జున్, శ్రీనివాస్, పుట్టల కృపయ్య, గమిని లక్ష్మమ్మ, పుట్ట వెంకన్నగౌడ్, మంచికంటి నాగరెడ్డి, పుట్ట రాజయ్య, మద్ది సుధాకర్, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## పూర్ణకుంభంతో ఎమ్మెల్యే గాధరికిషోర్‌కుమార్‌కు ఘనస్వాగతం

మోత్కూరు, ప్రభాతవార్త : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ హాజరైయ్యారైన సందర్భంగా పూర్ణకుంభంతో పురోహితులు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ టి.సావిత్రి మేఘారెడ్డి, వైస్ చైర్మన్ గొళ్ళపల్లి వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ రైతు కమిటీ కన్వీనర్ బొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ బి.కళ్యాణ్‌చక్రవర్తి, మున్సిపల్ కౌన్సిలర్ దబ్బెట్టి విజయ, కుమారస్వామి, వనం స్వామి, ఆనందమ్మ స్వామిరాయుడు, కమిటీ సభ్యులు నీల వెంకటేశం, బాలగాని శ్రీను, బీను రవి, మన్నె వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు కల్వల ప్రకాష్‌రాయుడు, గజ్జి మల్లేశం, దబ్బెటి శైలజ, ములకలవెంకటేశం, ములకల రమేష్, గ్రామపెద్దలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం :

బీబీనగర్, మార్చి 18 ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న తలపెట్టిన ఛలో ఢిల్లీకి తరలి రావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం బీబీనగర్ మండలంలోని కొండమడుగు స్టెర్లింగ్ స్టోనెక్స్ ప్రై.లి. ఫ్యాక్టరీ కార్మికులతో ఆయన మాట్లాడుతూ అనేక త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్‌తెచ్చి కార్పోరేట్ శక్తులకు శ్రమ దోపిడి చేసుకునేందుకు సులభతరం చేసిందన్నారు. లేబర్ కోడ్స్ వల్ల 90 వాతం మంది కార్మికులు ఎలాంటి చట్టాలు, సౌకర్యాలు పొందకుండా కట్టుబానిసలుగా మారనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, యూనియన్ కార్యదర్శి పలుగుల మునీశ్వర్‌రెడ్డి, పంజాల అంజయ్య, బాలరాజు, లక్ష్మణ్, షాజహాన్, బాలనర్సింహ తదితరులున్నారు.

## మైనార్టీలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి మైనార్టీలకు పెద్ద పీట వేయాలి

వలిగొండ ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి మైనార్టీలకు పెద్ద పీట వేయాలని స్థానిక మజీద్ ప్రధాన ప్రచార కార్యదర్శి షేక్ షరీఫ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. మైనార్టీలకు రామన్నపేట, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చి గుర్తింపు ఇవ్వాలని స్థానిక శాసనసభుసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డిని కోరారు.



## మహాలక్ష్మీ రైస్ మిల్లులో పిడిఎస్ బియ్యం పట్టివేత

చౌటుప్పల్, మార్చి 18 ప్రభాతవార్త చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి రోడ్డులో గల మహాలక్ష్మీ రైస్ మిల్లులో శనివారం విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ అనిల్ పోలీసు సిబ్బందితో దాడి చేసి అందులో అక్రమంగా నిల్వ చేసిన 11 బస్తాలు(6 క్వింటాళ్లు) పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్ మాట్లాడుతూ మిల్లు యజమాని సోమవరపు సత్తయ్య గత కొంత కాలంగా పిడిఎస్ బియ్యంను తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక హైద్రాబాద్‌కు విక్రయిస్తున్నట్లు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు.



## దత్తాయపల్లిలో నిరుపేద గౌడ కుటుంబానికి ఆర్థిక సహాయం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన నిరుపేద గౌడ కుటుంబానికి చెందిన బత్తిని బాలయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం గౌడ కులస్తులు అందరూ కలిసి దశ దిన కర్మ జరిపించుట కొరకు రూ.13వేల ఆర్థిక సహాయంను మృతుని కుమారుడికి అందించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్, గౌడ కులస్తులు పాల జమ్మయ్య గౌడ్, పాల సత్తయ్య గౌడ్, కొండం వెంకటేష్ గౌడ్, మార్క ఆంజనేయులు గౌడ్, కొండం బాలయ్య గౌడ్, పాల రమేష్ గౌడ్, పాల హరీష్ గౌడ్, పాల బాలకృష్ణ గౌడ్, తదితర గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రూ.25లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను శనివారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పివైస్ చైర్మన్ ధనవాత్ బిక్కు నాయక్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు యాట పోచమని పెంటయ్య, నాంసాని సత్యనారాయణ, ఉపసర్పంచ్ సీత, రాజు రైతు బంధు మండల కన్వీనర్ నరసింహులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ అందజేత

వలిగొండ ప్రభాతవార్త: మండలంలోని నాగారం గ్రామానికి చెందిన వంగాల శశాంక్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరి అయిన రూ.48వేల చెక్‌ను శనివారం లబ్ధిదారునికి అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.సలీం, కే.సత్తయ్య, జీ.అరుణ్, బి.శేఖర్, జే.శంకరయ్య, ఎండీ.కలీం, కే.యాదయ్య, బి.చందు, పీ.మహేష్, పి.సురేష్, ఆర్.యాదయ్య, బీ.బీరప్ప, జీ.సాయి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మహిళా వివాహనికి ఎమ్మెల్యే పైళ్ల చేయూత



వలిగొండ ప్రభాతవార్త: మండలంలోని సంగెం గ్రామానికి చెందిన సయ్యద్ మౌలానా కూతురు వివాహనికి భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి సౌజన్యంతో సమకూర్చిన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని శనివారం స్థానిక సర్పంచ్ కీసరి రాంరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో సిండికేట్ విండో డైరెక్టర్ ఉండాడి సత్యనారాయణ, వార్డు సభ్యులు ఇమామ్ జహంగీర్, పాండురెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## సాగర్లో ఘనంగా మృత్యుంజయ మహాలింగా ప్రతిష్టా

*నాగార్జునసాగర్, మార్చి 18 ప్రభాతవార్త:*





నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో అదనంగా శివ మహదేవ సరివార దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా శాస్త్రబద్ధంగా శివపంచాయతన రీతిలో మృత్యుంజయ మహాలింగ ప్రతిష్టతో పాటు 108 శివలింగాలు పార్వతీదేవి, గంగా భవాని, సిద్ధి వినాయక, సుబ్రహ్మణ్యస్వామి, సూర్య భగవానుడు, అయ్యప్పస్వామి, నందీశ్వర దేవతామూర్తుల ప్రతిష్ట మంత్రోచ్ఛారణలతో, ప్రత్యేక పూజలతో నిర్వహించారు. గత నాలుగు రోజులుగా ప్రత్యేకమైన పూజలు, హోమాలతో పంచ గవ్యాభివాసంలతో ప్రధాన అర్చకులు రాకేష్‌శర్మ ఆధ్వర ్యంలో రాధాకృష్ణమాశాస్త్రి, రాదయ్యాచార్యులు, రామాంజనేయ శర ్మ, వెంకటశర్మలా సహకారంతో దేవతామూర్తుల ప్రతిష్టా కార్యక్రమాన్ని వైభవముగా నిర్వహించారు. లింగం వీరభద్రకవీ, ఎం.శివశంకర్, ఎం.కిషోర్‌బాబు, కర్నాటి లింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కంకణాల ప్రవీణ్‌రెడ్డి,నాగేశ్వరరావు, వివి సీతారామరావు, సిహెచ్ రాధాకృష్ణ, చామర్తివిశ్వనాథశాస్త్రి,ఎం.నారాయణరెడ్డి, వివి సాంబశివరావు, రేమెళ్ల నారాయణమూర్తి, ఎం హనుమంతరావు, త్రిమూర్తులు, మిహిర ప్రియ, నల్లగొండ ఎల్లయ్య, అనిల్‌కుమార్ దంపతులు మరియు భక్తుల సహకారంతో నిర్వహించిన పూజా కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమంలో వేల సంక్యలో భక్తులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా నిలిచిన టిపిసిసి సభ్యులు



*దేవరకొండ,18మార్చి,ప్రభాతవార్త:*

దేవరకొండ మండలం ఇద్దంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కిన్నెర హరీష్ ఇటీవల మృతి చెందగా, టిపిసిసి సభ్యులు ,అఖిల భారత ఆదివాసి కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ శనివారం మృతుడు హరీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి,10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా మాజి ఎంపిటిసి పిల్లి వెంకటయ్య, రవీందర్‌రెడ్డి, చిత్రం రమేష్,వార్డు మెంబర్‌లు నీరుకంటి వాసు, నీరుకంటి యాదయ్య, పోలె సాయికుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు అంకురి మల్లేష్, నరేందర్, వెంకటేష్, ఎన్ఎస్‌యుఐ నాయకులు నేనావత్ రాజా నాయక్ తదితరులు ఉన్నారు.

## వృద్దులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



*చిట్యాల రూరల్, మార్చి 18 ప్రభాతవార్త*

చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలో హెల్ప్ ఏజ్ ఇండియా మైండ్ ట్రీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వృద్దుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్‌గౌడ్, ఉపసర్పంచ్ సుర్వి లింగస్వామితో కలిసి ప్రారంభించారు. వైద్యులు వృద్దులకు ఆరోగ్య, రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మేకల వెంకటేశ్వర్లు, సంస్థ సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మనిమద్దె వేణు, డాక్టర్స్ మన్నె సందీప్, బండారు నాగరాజు, సిలివేరు రాజు, వర్కాల వెంకటేశం, సంస్థ సభ్యులు పాల్గొన్నారు

## అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన




*చిట్యాల రూరల్, మార్చి 18 ప్రభాతవార్త*

చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆరు నెలల నిండిన చిన్నారులకు సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు తల్లిపాలతో పాటు పోషకాహారాన్ని అందించాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుర్వి లింగస్వామి, ఎఎన్ఎం పార్వతి, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, హంసమ్మ, ఆశా కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ ఆలయంలో సహస్రనామ ఫలపుష్పార్చన

*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 18 ప్రభాతవార్త*



మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున ్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో శనివారం ఫాల్గుణ మాసం బహుళ ఏకాదశి సందర్భంగా శ్రీస్వామివారికి ఐదవ సహస్రనామ ఫలపుష్పార్చన,పూజా కార్యక్రమం హుజూర్‌నగర్‌కు చెందిన బోనాల శ్రీనివాసరావు చంద్రకళ దంపతులచే నిర్వహించారు. తదనంతరం పూజా కార్యక్రమం చేయించిన దంపతులకు దేవస్థానం నుండి స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించారు. భక్తులకు ఫలపుష్పాలు, స్వామివారి తీర్థప్రసాదముల వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులుముడుంబై మనోహరాచార్యులు, హరీష్‌కుమారాచార్యులు, ఆలయకార్యనిర్వహణ అధికారి ఎంపి లక్ష్మణ్‌రావు, జూని యర్ అసిస్టెంట్ గోవిందరెడ్డి, ఆలయ సిబ్బంది కిరణ్‌గౌడ్, రమేష్, గోపాలకృష్ణ, వేణు, వెంకటి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ ల్యాబొరేటరీస్‌కు 2023 జాతీయ స్థాయి సురక్ష పురస్కార్ అవారు

*చౌటుప్పల్, మార్చి 18 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మండలం లింగోజిగూడెంలోని దివీస్ ల్యాబోరేటరీస్ లిమిటెడ్ సంస్థకు 2022 సం.రానికి గాను జాతీయ స్థాయి సురక్ష పురస్కార్ అవార్డు లభించింది. ఈ మేరకు జాతీయ భద్రతా కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన భద్రతా విభాగం పోటీలో దివీస్ సంస్థకు ఈ అవార్డుకు ఎంపికైంది. ఈ నెల 17వ తేదీన పంజాబ్, గోవా రాష్ట్రాల్లో జాతీయ భద్రతా కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రతా విభాగ అవార్డుల ప్రధానోత్సవంలో ఎంప్లాయిస్ నేషనల్ సెఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్ మాధవన్ చేతుల మీదుగా జాతీయ స్థాయి సురక్ష పురస్కార్ అవార్డును దివీస్ ఇహెచ్ఎస్ డిపార్టుమెంట్ జనరల్ మేనేజర్ బాల కిషోర్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌సిఐ అధికారులు, దివీస్ సంస్థ భద్రతా విభాగపు అధికారులు తదితరులున్నారు.

## పేద ప్రజలకు అండగా సిఎం కేసిఆర్

*బీబీనగర్, మార్చి 18 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన సిహెచ్.అజయ్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.30 వేల చెక్కును శనివారం బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్‌గౌడ్‌లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశం శ్రీకాంత , మంద నాగేంద్రబాబు, వాకిటి రాజేశ్వర్‌రెడ్డి, పంజాల రమేష్, చిన్నగల్ల అశోక్, పెంటబోయిన వేణు, కడెం అశోక్, మంద శ్రీశైలం, బద్దం మాధవరెడ్డి, ఎండి.అక్తర్ తదితరులున్నారు.

## వరంగల్ -హైద్రాబాద్ హైవేపై రపమాదాల నియంత్రణ చర్యలు చేపట్టాలి

*బీబీనగర్, మార్చి 18 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లాలోని హైద్రాబాద్-వరంగల్ జాతీయ రమదారిపై పలు చోట్ల ప్రమాదాల నియంత్రణ చర్యలు చేపట్టాలని గూడూరు టోల్‌ప్లాజా ప్రాజెక్టు హెడ్ తేజోనిదిని కలిసి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు అతహార్ విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమదారిపై పలు చోట్ల అండర్ బ్రిడ్జీలు లేక ప్రమాదాలు జరగుతున్నాయన్నారు. ముఖ్యంగా భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం చౌరస్తా వద్ద రోడ్డుకు ఇరువైపులా జనావాసాల రద్దీ ఉండటం వల్ల చాలా ప్రమాదాలు జరుగతున్నాయని, రామకృష్ణాపురం రోడ్డు, డాల్ఫిన్ హోటల్, అనంతారం క్రాసింగ్, బీబీనగర్ బస్‌స్టాఫ్, ఎయిమ్స్ ఆస్పత్రి, కొండమడుగు చౌరస్తా ప్రాంతాల్లో అండర్‌బ్రిడ్జీల నిర్మాణం ఏర్పాటు చేయడంతో ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ అధ్యక్షులు సియి నివాస్, మైనార్టీ అధ్యక్షులు వాహెద్, యూత్ కార్యదర్శి రాకేష్, వసీమ్ తదితరులున్నారు.

# ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

**శాలిగౌరారం, మార్చి 18 ప్రభాతవార్త**

తెలంగాణలోని ప్రతి గడపకు సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌లు పేర్కొన్నారు. శనివారం మండలంలోని భైరవునిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ వాడపల్లి సాయిలు, విద్యాకమిటీ చైర్మన్ వాడపల్లి నర్సింహలతో పాటు 10 మంది ముదిరాజ్, యాదవ్ కులస్తులు శుక్రవారం రాత్రి మంత్రి జగదీష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎంపి, ఎమ్మెల్యేలు గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ముదిరాజ్, యాదవ సంఘాల భవన నిర్మాణాల కోసం రూ. 5 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, మార్కెట్



కమిటీ డైరెక్టర్ దండ నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ డైరెక్టర్ ఏమిరెడ్డి నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీశైలం, కడారి మల్లయ్య, పులిచర్ల రవి, శంకర్, సైదులు, రాములు, బ్రహ్మయ్య, వెంకన్న, రమేష్, స్వామి, కృష్ణ, మహేష్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న టిఎస్‌పిఎస్‌సి

**నల్లగొండ టౌన్, మార్చి 18 ప్రభాతవార్త**

నిరుద్యోగుల జీవితాలతో టిఎస్‌పిఎస్‌సి చెలగాటమాడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. చేతకాని అసమర్ధ ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బిజెపి ఆధ్వర్యంలో పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసమర్ధత కారణంగా నిరుద్యోగులు నష్టపోతున్నారన్నారకు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తూ అరెస్టు అయిన బిజెపి నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, బండారు ప్రసాద్, దాసోజు యాదగిరిచారి, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, మొరిశెట్టి నాగేశ్వరరావు, పాలకూరి రవిగౌడ్, పోతేపాక లింగస్వామి, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి,



కంకణాల నాగిరెడ్డి, అయితరాజు సిద్దు, చర్లపల్లి గణేష్, బొజ్జ నాగరాజు, దాసరి సాయి, మహేష్, నెవర్స్ నీరజ, దేవి, హైమావతి, తార తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌పిఎస్‌సి కమీషనర్‌ను తొలగించాలి

**మునుగోడు, మార్చి 18 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ ఉద్యోగ అర్హత పరీక్షల పత్రాలను లీక్ చేయడంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషనర్ జనార్ధన్‌రెడ్డిని ఆ పదవి నుండి వెంటనే తప్పించాలని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందున్న నిరుద్యోగ యువత ప్రభుత్వంపై అనేక సందర్భాల్లో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ వస్తున్న తరుణంలో ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా 90 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అర్హత పరీక్షలు నిర్వహిస్తున్న తరుణంలో ప్రశ్నాపత్రాల లీకేజి వ్యవహారం జరగడం యువత మనోభావాలను దెబ్బతీయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. లీకేజిలకు పబ్లిక్ సర్వీస్ కమీషనర్ భాద్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన యువతకు ప్రభుత్వమే అన్ని రకాల వసతులు కల్పించి వెంటనే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు పులకరం ఆంజనేయులు, ఈదులకంటి కైలాసం, కటుకూరి లింగస్వామి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విఓఎల సమస్యలు పరిష్కరించాలి

**నిడమనూరు, మార్చి 18 ప్రభాతవార్త**



ఐకెపి, వివోఎల సమస్యలు పరిష్కరించాలని మండల వివోఎల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు గత మూడు రోజులుగా ధర్నా చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల విఓఎల సంఘం అధ్యక్షురాలు షేక్ సఫియా మాట్లాడుతూ తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, సాధారణ భీమా, ఆరోగ్య భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడి కార్డులతో పాటు యూనిఫామ్ ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామ సంఘానికి పక్కా భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బొజ్జ చిన్న మాదిగ, చింతమళ్ల సాంబమ్మ, ఉప్పరి మొగులయ్య, కాట్నం లలిత, చిలుముల జయమ్మ, మల్లిక, నాగసీత, మండలి రాధ, సుజాత, రజిత, వెంకటేశ్వర్లు, పద్మజ, సరోజన, మారేమ్మ, జననమ్మ, జ్యోతి, సఖీనా, సునీత, మంగ, సతీష్‌రెడ్డి, వెంకటరమణ, స్వాతి, శ్రీజ, మానస తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూరు మున్సిపాలిటీ పరిధి కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కురిమిల్ల భిక్షమయ్య ఇటీవల మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు బీ.కళ్యాణ్ చక్రవర్తి, పురుగుల వెంకన్న, కో.ఆప్షన్ సభ్యురాలు ఆనందమ్మ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు టీ.మేఘారెడ్డి, మర్రి అనిల్, దబ్బెటి శైలజ, కట్ట ఇంద్రాజ్యోతి, బోడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**చిలుకూరు, మార్చి 18 ప్రభాతవార్త ;**



దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ శాసన సభ్యులుబొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండలకేంద్రంలోని జెజె నగర్ కాలనీలో ముత్యాలమ్మ గుడి, సత్యమ్మ గుడిలకు శనివారం శంఖుస్థాపణ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క కుటుంభానికి ముత్యాలమ్మ, సత్యమ్మ తల్లి అనుగ్రహం ఉండాలన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లబిస్తుందదని తెలిపారు. కెసీఆర్ ప్రభుత్వం దేవాలయాలకు నిధులు మంజూర్‌చేస్తూ అభివృఅభివృద్ధి చేస్తుందన్నారు. అనంతరం కమిటీ వారు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దొడ్డా సురేష్‌బాబు, అల్సకాని జనార్ధన్, కడియాల వెంకటిఇ, సర ్పంచ్ కొడారు బాబు, బోయిళ్ళ రాజు, కస్తూరి నర్సయ్య, వడ్డెపలి కోటేష్, గజ్జి ముత్యాలు, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు. బిఎస్‌పి నాయకులు పిలుట్ల శ్రీను, కందుకూరి ఉపేందర్, కాంపాటి రంజీత్ శంఖుస్థాపణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**నల్లగొండ టౌన్, మార్చి 18 ప్రభాతవార్త**



తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ నూతన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి మత్స్యగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార ్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిమళ్ల కొండల్‌రావు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు వంటల సోమయ్య, వలిగొండ కృష్ణ, గుర్రం వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, శంతన్, కరీముల్లా, సుజాత, లూర్దుమేరి, సీతారాములమ్మ, సీతక్క, అద్దంకి జ్యోతి, పురుషోత్తంరాజు, కిరణ్‌కుమార్, భిక్షం, అంజిరెడ్డి, సురేష్‌కుమార్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాలిగౌరారం సీఐ రాఘవరావుపై చర్యలు తీసుకోవాలి

**నల్లగొండ టౌన్, మార్చి 18 ప్రభాతవార్త**



ఏబీవీపీ నాయకురాలు హరితను చేయి పట్టి అనాగరికంగా ప్రవర్తించిన శాలిగౌరారం సీఐ రాఘవరావుపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిల్లా ఎస్పీ కె. అపూర్వరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, పాలకూరి రవిగౌడ్, కంచర్ల సాగర్‌రెడ్డి, ఎస్‌కె పాషా, మంగళపల్లి కిషన్, మహేష్ ఉన్నారు.

# ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్‌లు

*నల్లగొండ టౌన్, మార్చి 18 ప్రభాతవార్త*

ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా సరైన పత్రాలు, రాంగ్ డ్రైవింగ్, నో హెల్మెట్, ట్రిపుల్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, నో పార్కింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, వితౌట్ సీటు బెల్టు, డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటి వాటిపై 5647 ద్విచక్రవాహనాలు, 636 త్రీ వీలర్ వాహనాలు, 3667 ఫోర్ వీలర్ వాహనాలు, లారీలు 37, ఇతర వాహనాలు 300 మొత్తంగా 10287 వాహనాలపై కేసు నమోదు చేయగా రూ. 433660 జరిమానా విధించినట్లు ఆమె తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 929 మంది పట్టుబడగా వీరిలో 420 మందిని కోర్టులో హాజరుపర్చగా 9 మందికి ఒక రోజు, ఆరుగురికి రెండు రోజుల జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన వారికి జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ నెల ఇప్పటి వరకు మొత్తం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో రూ. 508446 జరిమానా విధించినట్లు తెలిపారు. యువత, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని, తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదన్నారు.



వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు, వాహనదారులు రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలన్నారు.

# కూలీలకు ప్రత్యామ్నాయ పనులను గురించండి

## -జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

*మిర్యాలగూడ రూరల్, మార్చి 18 ప్రభాతవార్త*

ఉపాధి హామీ పథకంలో కూలీలకు పనులు కల్పించేందుకు ప్రస్తుతం అయకట్టు ప్రాంతంలో వరి కోతలు ప్రారంభమైనందున కూలీలకు ఇతర ప్రత్యామ్నాయ పనులను గుర్తించి వారికి ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశాన్ని అయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డు కలిగి పనులు కోరిన కూలీలందరికి




అన్ని సీజన్‌లో పనులు కల్పించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. 2022-23 అర్థిక సంవత్సరానికి గాను మండలంలో 60శాతానికి పైగా కూలీలకు పనులు కల్పించినప్పటికీ నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు అనువైన పనులను గుర్తించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అదేశించారు. ఉపాధి హామీ పనుల పట్ల క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని, వారు నర్సరీలో నాణ్యమైన మొలకెత్తే విత్తనాలతో మొక్కలను పెంచి హరితహారం అవసరాలకు అందించాలన్నారు. పల్లె ప్రకృతి వనాలను తరుచుగా పరిశీలించి క్షేత్రస్థాయి సిబ్బందికి తమ సూచనలు చేయడంతో పాటు వారు కూలీలకు అధికంగా పనులు కల్పించడంతో పాటు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పచ్చదనం-పరిశుభ్రత చూడాలన్నారు. ఉపాధి హామీ పథకంలో నిర్మించిన స్మశానవాటికలు, వర్మీ, నాడెం కంపోస్టు షెడ్‌లను వినియోగంలోకి తీసుకరావాలన్నారు. గ్రామస్థాయిలో పనుల పర్యవేక్షణను మండలస్థాయి అధికారులు పారదర్శకంగా నిర్వహించి వాటిని అమలుపై ప్రతి బుధవారం మండలస్థాయిలో సమీక్షాలు జరపాలన్నారు. మండల పరిషత్ కార్యాలయ ప్రహారీగోడ, కాంట్రాక్టర్స్‌ను తొలగించి సులబ్‌కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టిన విషయాన్ని అయన దృష్టికి ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తీసుకరాగా అయాశాఖల అధికారులతో తాను మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కస్టర్ ఎపిడి నాగయ్య, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, ఎపిఓలు కళావతి, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఇసి బానునాయక్, టిఎలు రాజేశ్వరి, పురుషోత్తం, రేణుక, పంచాయతీ కార్యదర్శులు మాధవరెడ్డి , చందర్‌నాయక్, రామయ్య, పాక రాజశేఖర్, రవీందర్‌రెడ్డి,పుల్లారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకు సాయం అందించిన ఘనత కేసీఆర్‌దే

## -ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

*గుండాల ప్రభాతవార్త:*

ప్రతి గడపకు ప్రభుత్వ సహాయం అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దేనని ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు సమావేశంలో ఆమె పాల్గొని, మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కంటి వెలుగు, ఆరోగ్య మహిళ వంటి కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను అందుబాటులోనే పరిష్కరించాలనే లక్ష్యముతో ప్రభుత్వం ఆరోగ్య మహిళ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ కార్యక్రమంలో స్త్రీలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సాగునీటి వందనం రప్పించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్నామన్నారు. విద్యుత్ సమస్య



లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఘనత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేని బీజేపీ నాయకులు పనిగట్టుకుని టిఆర్‌ఎస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి శోభన్, జిల్లా ఓ ఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, నాయకులు గిరి, కత్తుల శ్రీనివాస్ గౌడ్, మాదర బోయిన రాంమల్లు, కోల్కొండ రాములు, కంచాల అంజిరెడ్డి, అట్లా రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాలపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు: కలెక్టర్

*మునగాల, మార్చి 18 ప్రభాతవార్త*



ప్రభుత్వ అభివృద్ధి పథకాల అమలుపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ వెంకట్రావ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ పరిసరాలను పరిశీలించి మాట్లాడారు. మండలంలో ప్రభుత్వ స్థలాలు, భూములను గుర్తించి వాటిని కాపాడాలన్నారు. రానున్న వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. విధుల పట్ల అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధరణి పోర్టల్ సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, తహసీల్దార్ జవహర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, రాధారెడ్డి, సంజీవరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*మిర్యాలగూడ క్రైం, మార్చి 18 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి అరా తీశారు. పరీక్షా కేంద్రంలో మౌళిక సదుపాయాలు పరిశీలించారు. ఎలాంటి లోటు పాటుకు తావు లేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే అనస్వర్ షీట్లు తగిన పోలీస్ బందోబస్తు మధ్య నిర్ధేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అదేశించారు.

# తెలుగుదేశం పార్టీ విజయోత్సవం

*నేరేడుచర్లటౌన్ మార్చి 18 ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ పూర్తి మెజార్టీతో అన్ని స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా శనివారం రాత్రి నేరేడుచర్లలో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధానకూడలి వద్ద బణసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేసి ఆనందోత్సాహాల మధ్య విజయోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో కూడా పూర్వవైభవం సంతరించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు, న్యాయం, ధర్మం ఎప్పటికైనా విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పాల్వాయి రమేష్, పట్టణ, మడల అధ్యక్షులు పొనుగోటి జంగారావు, ఇంజమూరి వెంకటయ్య, సామ సైదులు, చందమళ్ల వెంకన్న, ఏనుగంటి పుల్లయ్య, చెరుకూరి మాలయ్రాద్రి, జింకల పిచ్చయ్య, దశరథ, చెరుకుమల్లి కిషోర్, నిమ్మగడ్డ సుబ్బారావు, కామళ్ల అంజి, శివనేని శ్రీరాములు, బొల్లేద్దు నగేష్, సంకలమద్ది భిక్షారెడ్డి, సామ నాగరాజు, రుషి గోవర్ధన్, అల్లు నాగభూషణం, చింతల ఈశ్వర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.